www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
బుధవారం
04-12-2024
సంపుటి : 01 | సంచిక : 212 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## Chaitanya Spoorthi - Mahashaya Roshaiah 3rd Anniversary




*3rd Anniversary Commemoration of*

# DR. KONIJETI ROSAIAH GARU

*Former Chief Minister of Andhra Pradesh, Former Governor of Tamil Nadu*

### CHIEF GUEST

**Sri Anumula Revanth Reddy Garu**

*Hon'ble Chief Minister of Telangana*

### GUESTS OF HONOUR

**Sri Mallu Bhatti Vikramarka Garu**
*Deputy Chief Minister of Telangana*

**Sri Komatireddy Venkat Reddy Garu**
*Minister of Roads and Buildings of Telangana*

**Sri N. Uttam Kumar Reddy Garu**
*Minister of Irrigation, Food & Civil Supplies Government of Telangana*

**Sri D. Sridhar Babu Garu**
*Minister of IT of Telangana*

**Sri Ponnam Prabhakar Garu**
*Minister of Transport of Telangana*

**Sri T. G. Venkatesh Garu**
*Former Member of Rajya Sabha*

**Sri T. G. Bharath Garu**
*Minister of Industries & Commerce Government of Andhra Pradesh*

**Sri Grandhi Mallikarjuna Rao Garu**
*Chairperson of GMR Group*

Date:
**Wednesday, 4th December 2024**
**Time: 10-00 am onwards**

Venue:
**Hitex Exhibition Centre**
Hall No-4, Hyderabad


VASAVI GROUP
You dream. We deliver.
అపర చాణక్యుడు - నిజమైన గాంధేయవాది
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి
తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్‌గా విశేష సేవలందించిన
కీ॥ శే॥ కొణిజేటి రోశయ్య గారి
4 జూలై 1933 - 4 డిసెంబర్ 2021
తృతీయ వర్ధంతి సందర్భంగా
ఆ మహనీయునికి ఘన నివాళులు
YERRAM VIJAY KUMAR
CMD, Vasavi Group
4510 Apartments Built | 17 Commercial Projects | 30 Residential Projects | 8 Million sq.ft. Built | 25,000+ Happy Residents
THINK HYDERABAD. THINK VASAVI GROUP.
3 DECADES OF TRUST
VASAVI avasa Luxury Villas KOMPALLY
VASAVI METROPOLIS UPPAL
VASAVI SAROVAR KUKATPALLY - HITEC CITY
VASAVI CROWN EAST UPPAL
VASAVI SKYLA LUXURY LIVING HITEC CITY
ATLANTIS NARSINGI
VASAVI ANANDA NILAYAM ABODE OF HAPPY LIVING L.B. NAGAR
VASAVI SKY CITY GACHIBOWLI CIRCLE
VASAVI GP WATER FRONT WIPRO CIRCLE
VASAVI BUILDOX Bhuvi PREMIUM GATED COMMUNITY KOMPALLY
VASAVI URBAN BACHUPALLY
+91 90191 00099 | www.thevasavigroup.com
RESIDENTIAL | COMMERCIAL | RETAIL | IT PARKS | OPEN PLOTS
Member of CREDAI HYDERABAD
NAREDCO TELANGANA
Scan to Download All Project Brochures

www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
బుధవారం
04-12-2024
సంపుటి : 01 । సంచిక : 212 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V6 NEWS



డా॥ కాచం సత్యనారాయణ CMD



## రాజకీయ శిఖరం కొణిజేటి రోశయ్య

ఆహార్యంలో తెలుగుదనం.. మాటల్లో మాధుర్యం.. చేతల్లో చాణక్యం ఆయన ప్రత్యేకత

బహుముఖప్రజ్ఞ, కార్యదక్షత, పార్టీ పట్ల అంకితభావం, విధేయత ఆయన బలాలు

పల్లె నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగినా ఎప్పుడూ మూలాలు మరువని మహానేత

నిలువెత్తు రూపం, వాక్పటిమ, రాజకీయ చతురత కలిగిన గొప్ప నాయకుడు కొణిజేటి రోశయ్య. ఆయన ఆహార్యంలో తెలుగుదనం.. మాటల్లో మాధుర్యం.. చేతల్లో చాణక్యం కలగలిసిన వ్యక్తి.లౌక్యం, సమయస్ఫూర్తి, వాక్చాతుర్యం ఆయన ఆయుధాలు. బహుముఖప్రజ్ఞ, కార్యదక్షత, పార్టీ పట్ల అంకితభావం, విధేయత ఆయన బలాలు. శ్రమపడే తత్వం, ఆర్థిక క్రమశిక్షణ, పట్టుదలతో పని చేయటం రోశయ్య వ్యక్తిత్వం.పల్లె నుంచి ఢిల్లీ స్థాయికి ఎదిగినా ఎప్పుడూ మూలాలు మరువని మహానేత. ప్రతిపక్షంలో ఉండి అధికారపక్షంపై పదునైన వాగ్బాణాలు సంధించగలరు... అధికారపక్షంలో ఉన్నప్పుడూ తన వాగ్ధాటితో ప్రతిపక్షం దూకుడుకు కళ్లెమూ వేయగలరు. అందువల్లే ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని కుటుంబం నుంచి వచ్చినా, అంగ బలం, వర్గబలం లేకపోయినా ఉన్నత పదవులు పొందగలిగారు.ఆయనో రాజకీయ శిఖరం... రాజకీయాల్లో ఆయన చూడని ఎత్తులు లేవు పై ఎత్తులు లేవు. రాజకీయాల్లో ఆయనను మించిన వ్యూహ చతురత కలిగిన నాయకుడు మరొకరు లేరు.ఆయన రాజకీయం చేస్తే విపక్షాలు కూడా ఆయనను గట్టిగా విమర్శలు చేయలేవు. ఆయన మాటలు ఓ రకంగా తూటాలు...కానీ అవి ఎవరినీ గాయం చేయవు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. ముఖ్యమంత్రులు మారేవారేమోగానీ.. మంత్రివర్గంలో రోశయ్య స్థానం మాత్రం పదిలం. ఎటువంటి అంశాన్నైనా తిప్పి కొట్టగలగడం, సరైన పంథాలో ధీటుగా సమాధానం ఇవ్వడం ఆయన ప్రత్యేకత.తెలుగు రాష్ట్రాల ఆర్థిక శక్తి పటిష్టంగా ఉంది అంటే అది రోశయ్య వేసిన పునాదులే కారణం. నేడు రోశయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత, రాజకీయ ప్రస్థానంపై 10, 11 పేజీల్లో విశ్వంభర ప్రత్యేక కథనాలు పాఠకుల కోసం..

పీఎం ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం

## అమలుకు మంత్రివర్గం ఆమోదం

సమీకృత పర్యాటక పాలసీ,స్పోర్ట్స్ పాలసీలో మార్పులు

ఏపీ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు



**విశ్వంభర, అమరావతి:**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పీఎం ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గత ఐదేళ్లలో నిర్మించని గృహాల రద్దుపై సమావేశంలో నిర్ణయం తీసుకుంది. సమీకృత పర్యాటక పాలసీ 2024-29, 2024-29 స్పోర్ట్స్ మిగతా4లో...



## విశ్వనగరంగా హైదరాబాద్

### న్యూయార్క్, టోక్యో తరహాలో అభివృద్ధి

- రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెడితే అద్భుత నగరం అవుతుంది
- రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణకే మణిహారం
- రాష్ట్ర ఆదాయంలో 60 శాతం హైదరాబాద్, రంగారెడ్డి నుంచే వస్తుంది
- మెట్రోను తీసుకొచ్చింది కాంగ్రెస్సే
- ఓఆర్ఆర్‌కు అనుబంధంగా ముచ్చర్ల ప్రాంతంలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం
- గత సీఎం అబద్ధాలతో గడిపేశారు
- మూసీ పునరుజ్జీవనం చేయకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు
- రైజింగ్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి
- మూసీ ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడం: భట్టి విక్రమార్క

**విశ్వంభర, హైదరాబాద్:**

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. న్యూయార్క్, టోక్యో తరహాలో ప్రపంచంతో పోటీ పడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. నగరంలో మౌలిక వసతుల కల్పనకు రూ.7వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఎస్‌టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో సీఎం మాట్లాడారు.

**రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెడితే హైదరాబాద్ అద్భుత నగరం**

''ప్రజా పాలన కోసం ఏడాది క్రితం ప్రజలు తీర్పు ఇచ్చారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని పెంచాం. మెట్రోను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది కాంగ్రెస్సే. రాష్ట్ర ఆదాయంలో 60 శాతం హైదరాబాద్, రంగారెడ్డి నుంచే వస్తుంది. రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణకే మణిహారం. రూ.35 వేల కోట్లతో 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రయత్నిస్తున్నాం. ఇబ్రహీంపట్నంలో మిగతా4లో...

వాదనలను ఇప్పుడు

## వినలేను

విచారణ నుంచి వైదొలిగిన సీజేఐ

సీఈసీ, ఈసీల ఎంపిక వ్యవహారంలో అనూహ్య పరిణామం



4

## కొందరు ఇబ్బంది పడినా.. కఠిన నిర్ణయాలు తప్పవు

- శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా చెరువుల గుర్తింపు
- హైడ్రా వాటిని కాపాడుతుంది
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

4



ఒక ఖాతాకు ఇక

## నలుగురు నామినీలు

- బ్యాంకింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం..
- ఈ బిల్లులోని సవరణలన్నీ బ్యాంకింగ్ రంగంలో పాలనా వ్యవహారాలను బలోపేతం చేసేందుకే..
- నిర్మలా సీతారామన్



4

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌పై సస్పెన్షన్ వేటు

4

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## శ్రీకాంతాచారికి మరణం లేదు

- తెలంగాణ జాతి ఉన్నంతవరకు ఆయన బ్రతికే ఉంటాడు: ఎమ్మెల్సీ మధుసూదన చారి
- గొప్ప ఉద్యమకారుడు శ్రీకాంతాచారి
- తెలంగాణ అమరులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదు : కాచం సత్యనారాయణ
- తెలంగాణను మేల్కొల్పిన శ్రీకాంతాచారి బలిదానం:పల్లె రవికుమార్

**విశ్వంభర, హైదరాబాద్:** మలిదశ ఉద్యమ కెరటం శ్రీకాంతాచారి-కి మరణంలేదు.. తెలంగాణ జాతి ఉన్నంతవరకు ఆయన బ్రతికే ఉంటాడని శాసనమండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదన చారి అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్య-మంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మార్పణ మిగతా5లో...



## అందుబాటులోకి బిల్డ్ నౌ



- భవన, లేఅవుట్ల అనుమతులకు కొత్త ఆన్‌లైన్ విధానం
- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**విశ్వంభర, హైదరాబాద్:** భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన ఈ విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. ''పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి మిగతా4లో...

### నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
| --- | --- |
| ₹ 90 | ₹ 112 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 162 | ₹ 185 |

## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అటవీ అనుమతులు మంజూరు

- ఎన్‌హెచ్ఏఐ సాంకేతిక అనుమతి రాగానే టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తాం
- ఇప్పటికే 90 శాతం మేర భూసేకరణ పూర్తి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



4

## మహా సీఎంగా ఫడ్నవీస్?

- ఏక్‌నాథ్ శిందేకు డిప్యూటీ
- డిసెంబర్ 5న ప్రమాణ స్వీకారం
- మహాయుతి కూటమి చర్చలు కొలిక్కి వచ్చినట్లు సమాచారం



4

## రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశారు

- సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు
- లక్ష తప్పుడు కేసులు పెట్టించినా.. ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటా
- ఎక్స్ వేదికగా హరీశ్‌రావు

4



## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అటవీ అనుమతులు మంజూరు

**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అటవీ అనుమతులు మంజూరు అయ్యాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. 72 హెక్టార్ల అటవీ భూముల్లో ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) సాంకేతిక అనుమతి రాగానే టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి ఇప్పటికే 90 శాతం మేర భూసేకరణ పూర్తి అయిందని మంత్రి తెలిపారు.ప్రాంతీయ రింగు రోడ్డు రెండు భాగాలను ఒకేసారి నిర్మించడానికి అడుగులు పడుతున్నాయి. వేర్వేరుగా కాకుండా ఏకకాలంలో పనులు చేపట్టడమే ఉత్తమమని కేంద్రం చేసిన సూచనకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయ ఆమోదాన్ని తెలిపింది. ఉత్తర, దక్షిణ భాగాలు కలిపి 350.79 కిలోమీటర్ల మేర ఆర్ఆర్ఆర్‌ను నిర్మించనున్న విషయం తెలిసిందే. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్ వరకు వేయనున్న 161.59 కిలోమీటర్ల ఉత్తర భాగానికి కేంద్రం నాలుగేళ్ల కిందటే జాతీయ రహదారి హోదా ఇచ్చింది.

## అందుబాటులోకి 'బిల్డ్ నౌ'

**(మొదటి పేజీ తరువాయి)**
అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారు'' అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## పీఎం 'సూర్యఘర్'కు 1.45 కోట్ల రిజిస్ట్రేషన్లు: కేంద్రం వెల్లడి



**ఢిల్లీ:** ఇంటి పైకప్పులపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసి సౌర విద్యుత్తు పొందేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకానికి దాదాపు 1.45 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదైనట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకు 6.34 లక్షల ఇన్‌స్టాలేషన్లు పూర్తి చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ పార్లమెంటుకు తెలిపారు. 2023-24 నుంచి 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు రూ.75,021 కోట్ల వ్యయంతో ఈ పథకం కింద కోటి ఇన్‌స్టాలేషన్లు ఏర్పాటు చేయడమే కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకానికి ఉద్దేశించిన నేషనల్ పోర్టల్‌లో దాదాపు 1.45 కోట్ల రిజిస్ట్రేషన్లు నమోదు కాగా.. 26.38 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని మంత్రి వివరించారు. వీరిలో 6.34 లక్షల మందికి ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్లు పూర్తి చేసినట్లు రాజ్యసభకు తెలిపారు. 3.66 లక్షల దరఖాస్తుదారులకు సబ్సిడీ విడుదల చేశామని.. ఇది 15-21 రోజుల్లో క్రమం తప్పకుండా విడుదలవుతుంటుందని పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ స్కీమ్‌లో భాగంగా గుజరాత్‌లో అత్యధికంగా 2,86,545 ఇన్‌స్టాలేషన్లు పూర్తికాగా.. మహారాష్ట్రలో 1,26,344, యూపీలో 53,423 చొప్పున జరిగినట్లు వివరించారు.

## వాదనలను ఇప్పుడు వినలేను

**ఢిల్లీ:** సుప్రీం కోర్టులో అనూహ్య సంఘటన చోటు చేసుకొంది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాలపై దాఖలైన పిటిషన్ విచారణ నుంచి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా వైదొలిగారు. సీఈసీ, ఈసీ నియామకాలకు ఉద్దేశించిన కమిటీ నుంచి సీజేఐను మినహాయించడాన్ని వ్యతిరేకిస్తూ పిల్ దాఖలైంది. సెక్షన్ 7 అమలుపై స్టే విధించాలని ఎన్జీవో సహా ఇతర సంస్థలు ఈ పిటిషన్ వేశారు. దీనిపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈ కేసుకు సంబంధించి జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ గతంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకరనారాయణ్, ప్రశాంత్ భూషణ్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వాదనలను ఇప్పుడు వినలేను అంటూ సీజేఐ బెంచ్ నుంచి వైదొలిగారు. శీతాకాల విరామం తర్వాత ఈ కేసులను తదుపరి బెంచ్ విచారిస్తుందని సీజేఐ చెప్పారు. ఈ లోగా కేంద్రం సహా ఎన్జీవోలు దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించారు.

## హైదరాబాద్‌లో రూ.150 కోట్లతో సుందరీకరణ పనులు..

**సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన**

**విశ్వంభర, హైదరాబాద్:** ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో రైజింగ్ వేడుకలు నిర్వహించారు. ఐమ్యాక్స్ సమీపంలోని హెచ్ఎండీఏ మైదానంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పనులనకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని సీఎం ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను అందించారు.



# విశ్వనగరంగా హైదరాబాద్

**(మొదటి పేజీ తరువాయి)**
అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను నిర్మించబోతున్నాం. ఓఆర్ఆర్‌కు అనుబంధంగా ముచ్చర్ల ప్రాంతంలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం. 40 నుంచి 50 వేల ఎకరాల్లో అద్భుతంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడేలా నిర్మిస్తాం. రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుంది'' అని సీఎం తెలిపారు.

**తెలంగాణ, హైదరాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం తెచ్చారు?**

''గత సీఎం అబద్ధాలతో గడిపేశారు. పాతబస్తీని ఇస్తాంబుల్ చేశామన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. కాలుష్యం పెరిగి.. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, చెన్నై, కోల్‌కతా నగరాలు నివసించేందుకు వీలు లేకుండా మారాయి. 10 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసేలా వాటర్ హార్వెస్టింగ్ బావులను నిర్మిస్తున్నాం. మా ప్రభుత్వ హయాంలో స్థిరాస్తి వ్యాపారం 29 శాతం పెరిగింది. అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చుతోంది. మూసీ పునరుజ్జీవనం చేయకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధి పనులకు కిషన్ రెడ్డి నిధులు తీసుకురావాలి.. తెలంగాణ, హైదరాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం తెచ్చారు? మెట్రోకు రూ.35 వేల కోట్లు, రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయి. ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్ రెడ్డి చెప్పాలి. గుజరాత్‌కు మోదీ నిధులు తీసుకెళ్తుంటే.. కిషన్ రెడ్డి చూస్తున్నారే తప్ప ఏం చేయడం లేదు. నిధులు తెస్తారో... గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి. మూసీ పునరుజ్జీవానికి భారాస, భాజపా ఎందుకు అడ్డువస్తున్నాయో చెప్పాలి. అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందని భారాస ఏడుస్తోంది'' అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం..**

''హైదరాబాద్ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నాం. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ సబ్‌కమిటీలో సభ్యులుగా ఉంటారు. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రతిపక్షాల సలహాలు స్వీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధికి భారాస, భాజపా ఉపసంఘానికి ప్రతిపాదనలు, సూచనలు ఇవ్వాలి. మేధావులు కూడా రాష్ట్ర అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలి. సహేతుకంగా ఉంటే అమలు చేస్తాం. అంతేకానీ, ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకుంటామంటే అంగీకరించం. తాత పేరో.. నాన్న పేరో చెప్పి ఈ కుర్చీలో కూర్చోలేదు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఎలా ఆపాలో మాకు తెలుసు'' అని సీఎం అన్నారు.

**మూసీ ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడం: భట్టి విక్రమార్క**

తెలంగాణకు హైదరాబాద్ తలమానికం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నగరంలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ''హైదరాబాద్ అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. గతంలో కాంగ్రెస్ చేసిన ప్రగతిని.. భారాస చేసినట్లు చూపించింది. ప్రజల జీవనానికి అనుగుణంగా గతంలో కాంగ్రెస్ అనేక సౌకర్యాలు కల్పించింది. అభివృద్ధి చెందిన దేశాలు నదులను పరిశుభ్రంగా ఉంచుతున్నాయి. నదుల చుట్టూ పర్యాటకం అభివృద్ధి చేసి ఆర్థికంగా పురోగతి సాధిస్తున్నాయి. హైదరాబాద్ అభివృద్ధి కోసం మూసీ పునరుజ్జీవనం చేయాలనుకున్నాం. మూసీ పునరుజ్జీవనం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని సోషల్ మీడియా ద్వారా కుట్రలు చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రజలు అభివృద్ధి చెందకూడదని భారాస, భాజపా కుట్ర చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడం. హైదరాబాద్‌లో 400 మురికి వాడలున్నాయి'' అని భట్టి విక్రమార్క తెలిపారు.



## పీఎం ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం

**(మొదటి పేజీ తరువాయి)**
పాలసీలో మార్పులకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.

**కేబినెట్ నిర్ణయాలివే..**

- ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు ఆమోదం
- పొట్టి శ్రీరాములు వర్ధంతి (డిసెంబరు 15)ని ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహణకు ఆమోదం
- ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0కు ఆమోదం
- ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీకి ఆమోదం
- ఏపీ మారిటైమ్ పాలసీకి కేబినెట్ ఆమోదం
- పులివెందుల, ఉద్దానం, డోన్ తాగునీటి ప్రాజెక్టులను ఆమోదం.

**జేజేఎం వినియోగంలో జాప్యంపై సీఎం అసంతృప్తి..**



కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ (జేజేఎం) వినియోగంలో జాప్యంపై చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు. మిషన్.. డీపీఆర్ స్థాయి దాటి ముందుకెళ్లట్లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును రాష్ట్రం సద్వినియోగం చేసుకోవట్లేదని ఢిల్లీలోనూ ప్రచారం జరుగుతోందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. బ్యూరోక్రసీ జాప్యంతో పథకం సద్వినియోగం కావడం లేదని సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఈ పథకం ప్రతి ఒక్కరికీ చేరువయ్యే అతిపెద్ద ప్రాజెక్టు అని.. మిషన్ మోడ్‌లో పనిచేస్తే పథకం అద్భుత ఫలితాలను ఇస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పథకాల సక్రమ వినియోగంపై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు పూర్తి అయిన దృష్ట్యా పనితీరుపై నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఎవరెవరు ఏం చేశారో సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. మద్యం, ఇసుక, రేషన్ మాఫియాలను అరికట్టామని సీఎం అన్నారు. బియ్యం, భూ దురాక్రమణ మాఫియా ప్రభుత్వానికి సవాల్ విసురుతోందని, ఈ మాఫియాలను అరికడతామని సీఎం చంద్రబాబు అన్నారు. కాకినాడ పోర్టులో 41 శాతం వాటాను అరబిందో వాళ్లు లాక్కున్నారని, ఆస్తులు లాక్కోవడం వైకాపా హయాంలో ట్రెండ్‌గా మారిందన్నారు.

## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌పై సస్పెన్షన్ వేటు

**విశ్వంభర, అమరావతి:** ఏపీ సీఐడీ విభాగం మాజీ అధిపతి, ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన సమయంలో ఆ అధికారిక హోదాను అడ్డం పెట్టుకుని కోటి రూపాయల దుర్వినియోగానికి పాల్పడినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తేల్చింది. సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కుమ్మక్కైనట్లు నిర్ధారించింది. పనుల్లో పురోగతి లేకుండానే భారీ చెల్లింపులు చేసినట్లు గుర్తించింది.ఆయన బిడ్ రిగ్గింగ్, టెండర్లు కట్టబెట్టడంలో పక్షపాతానికి, విశ్వాతఘాతుకానికి పాల్పడినట్లు తేల్చింది. ఈ మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి విచారణ నివేదిక సమర్పించింది. సంజయ్‌పై కేంద్ర సివిల్ సర్వీసుల నియమావళి ప్రకారం, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. సౌత్రిక టెక్నాలజీస్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. ఆ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి.. దుర్వినియోగమైన సొమ్మును రికవరీ చేయాలని నివేదించింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక ఆధారంగా సంజయ్‌ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఉత్వర్వుల్లో పేర్కొంది.



## మహా సీఎంగా ఫడ్నవీస్?

**ముంబయి:** మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై మహాయుతి కూటమి మధ్య చర్చలు కొలిక్కివచ్చినట్లే కన్పిస్తోంది. తదుపరి ముఖ్యమంత్రిగా భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ రాష్ట్ర పగ్గాలు అందుకోవడం ఖాయమైనట్లు సమాచారం. ఇక ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ఉప ముఖ్యమంత్రి పదవిని తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.
డిసెంబరు 5న మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం జరగనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఈసారి కూడా ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉంటారని, శిందేతో పాటు ఎన్సీపీ నేత అజిత్ పవార్ కూడా ఆ రోజున ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారని తెలిపాయి. బుధవారం బీజేపీ శాసనసభాపక్ష నేతల సమావేశం జరగనుంది. ఇందులో కొత్త సీఎంను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు.సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని శిందే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీలను పరిశీలకులుగా భాజపా అధిష్ఠానం నియమించింది. మరోవైపు, ఎన్డీయే నేత రామ్‌దాస్ అథవాలే తాజాగా ఏక్‌నాథ్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించాలని ఆయనకు నచ్చజెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు శిందే కూడా సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది.

**మెరుగుపడని శిందే ఆరోగ్యం..**

మరోవైపు ఏక్‌నాథ్ శిందే కొన్ని రోజులుగా జ్వరం, గొంతునొప్పితో ఇబ్బందిపడుతున్నారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మంగళవారం ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు శిందే సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఠాణెలోని ఓ ఆసుపత్రిలో ఆయన చెకప్ చేయించుకున్నారు. ఆయనకు పలు వైద్య పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించినట్లు సదరు వర్గాలు తెలిపాయి.

## హైడ్రాకు రూ.50 కోట్లు విడుదల

**పురపాలక శాఖ ఉత్తర్వులు**

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు నిధులు విడుదల చేసింది. నగరంలో ప్రభుత్వ స్థలాలు, పార్క్‌ల పరిరక్షణ, చెరువుల పునరుద్ధరణ, విపత్తు నిర్వహణ కోసం పనిచేస్తోన్న హైడ్రాకు రూ.50కోట్లు విడుదల చేస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా కార్యాలయం నిర్వహణ, కొత్త వాహనాల కొనుగోలుతోపాటు ఇప్పటి వరకు కూల్చివేతలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు కోసం ఈ నిధులు ఖర్చు చేసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బడ్జెట్‌లో హైడ్రాకురూ.200 కోట్లు కేటాయించిన ప్రభుత్వం తాజాగా రూ.50 కోట్లు విడుదల చేయడంతో హైడ్రాకు ఆర్థికంగా మరింత బలం చేకూరింది.

## ఒక ఖాతాకు ఇక నలుగురు నామినీలు

**ఢిల్లీ:** బ్యాంకు వినియోగదారు తన ఖాతాకు నలుగురు నామినీలను అనుసంధానం చేసేందుకు వీలు కల్పించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో పాటు పలు కీలక ప్రతిపాదనలతో తీసుకొచ్చిన బ్యాంకింగ్ చట్టాలు (సవరణ) బిల్లు-2024ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సభ ముందు ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. ప్రస్తుతం బ్యాంకు ఖాతాకు ఒక నామినీని మాత్రమే ఎంచుకునే అవకాశం ఉంది. అలాగే, బ్యాంకుల్లో డైరెక్టర్‌షిప్ హోదా కోసం ఉండాల్సిన కనీస వాటా పరిమితిని సైతం పెంచేందుకు ఈ బిల్లులో ప్రతిపాదించారు. ఈ మొత్తం ప్రస్తుతం రూ.5 లక్షలుగా ఉంది. ఇప్పుడున్న పరిమితి దాదాపు ఆరు దశాబ్దాల కింద నిర్దేశించారు. దాన్ని రూ.2 కోట్లకు పెంచారు. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ఇకపై డిపాజిటర్లు నలుగురి నామినీలను ఒకేసారి లేదా ఒకటి తర్వాత ఒకటి ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. లాకర్ సదుపాయం ఎంచుకున్న వారు మాత్రం ఒకరు తర్వాత ఒకరుగా నామినీలను ఎంచుకోవచ్చని చెప్పారు.2014 నుంచి ఓ వైపు ప్రభుత్వం, మరోవైపు ఆర్‌బీఐ బ్యాంకుల స్థిరత్వానికి కృషి చేస్తూ వస్తున్నాయని నిర్మలా సీతారామన్ చెప్పారు. బ్యాంకులు సురక్షితంగా, స్థిరంగా, ఆరోగ్యకరంగా ఉంచాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. సహకార బ్యాంకుల్లో డైరెక్టర్ల పదవీ కాలం సైతం 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచేందుకూ ఈ బిల్లు ప్రతిపాదిస్తోందని తెలిపారు. అలాగే, ఆడిటర్లకు చెల్లించే రెమ్యునరేషన్‌పై బ్యాంకులకు ఈ బిల్లు స్వేచ్ఛ కల్పిస్తోందన్నారు. ఈ బిల్లులోని సవరణలన్నీ బ్యాంకింగ్ రంగంలో పాలనా వ్యవహారాలను బలోపేతం చేస్తుందన్నారు. వినియోగదారుల సౌలభ్యం మెరుగవుతుందని నిర్మలా సీతారామన్ చెప్పారు.

## కొందరు ఇబ్బంది పడినా.. కఠిన నిర్ణయాలు తప్పవు

**విశ్వంభర, హైదరాబాద్:** జియో సైన్స్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వాలకు ఈ జియో స్పేషియల్ టెక్నాలజీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన జియో స్మార్ట్ ఇండియా రెండో సదస్సులో ఆయన మాట్లాడారు. శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా చెరువులను గుర్తించి హైడ్రా వాటిని కాపాడుతుందని తెలిపారు. మ్యాప్ ద్వారా ఆక్రమణలను గుర్తించి తొలగిస్తున్నామని చెప్పారు. కొందరు ఇబ్బందిపడినా.. నగరంలో చెరువుల సంరక్షణ కోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. నాలాలు ఆక్రమణకు గురై వాటి మధ్య ఇంటర్ కనెక్టివిటీ పోయి వ్యర్థ జలాలు చెరువుల్లో కలుస్తున్నాయన్నారు. జియో స్పేషియల్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగమని తెలిపారు.

## రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశారు

**విశ్వంభర, హైదరాబాద్:** అడుగడుగునా అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ హరీశ్‌రావు అన్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసుపై 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు.సీఎం రేవంత్‌రెడ్డి తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. సీఎంకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు పెట్టించడం అని ఆక్షేపించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశారని అన్నందుకు యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని, ఇచ్చిన హామీలను ఎగవేస్తున్నారని అన్నందుకు బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైమ్ పీఎస్‌లో తనపై కేసు పెట్టించారన్నారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డు మీద ఈకలు పీకి.. మానకొండూరులో అక్రమ కేసు పెట్టించారని పేర్కొన్నారు. సీఎం రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారన్నారు. లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, ప్రజల పక్షాన ప్రశ్నించడాన్ని ఆపబోనని హరీశ్‌రావు తేల్చి చెప్పారు.



# శ్రీకాంతాచారికి మరణం లేదు



(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్న కాసోజు శ్రీకాంతాచారి పదిహేను వర్ధంతి సందర్భంగా చైతన్యపురి సెంటర్లో శ్రీకాంతాచారి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, వీ3 న్యూస్ ఛానల్ , విశ్వంభర దినపత్రిక,టివి ఛైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో శ్రీకాంతాచారికి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి తీరాలని అటువంటి బలమైనటువంటి సందేశాన్ని పంపినటువంటి మహానుభావుడు చిరంజీవి అమరుడు శ్రీకాంత్ చారి అన్నారు. శ్రీకాంతాచారి ఆత్మత్యాగం అనేకమంది యువకులు మా ప్రాణాలు పోయినా పర్లేదు మా భవిష్యత్ తరాలు ఒక అభివృద్ధి చెందే ఒక స్వేచ్ఛయుతమైన తెలంగాణ రాష్ట్రంలో గౌరవప్రదమైనటువంటి జీవితం గడపాలని ఆలోచనతో అనేకమంది అమరత్వం పొందడం జరిగిందన్నారు.
తెలంగాణ రాష్ట్రంగా లేక ముందు ఉన్నటువంటి పరిస్థితులకు తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు తర్వాత20142023 లో జరిగినటువంటి అభివృద్ధిని చూస్తే ఎంతో అద్భుతమైన ప్రగతిని సాధించి తెలంగాణ దేశంలోనే ఆదర్శప్రాయం అయినటువంటి రాష్ట్రంగా ఈరోజు కొనసాగుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే అమరుల కుటుంబాలకు న్యాయం జరిగిందన్నారు. కొందరు తెలంగాణ చరిత్రను వక్రీకరించేటువంటి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఏ వ్యక్తి ఏ శక్తి త్యాగాన్ని అమరత్వాన్ని తెలంగాణ చేసినటువంటి పోరాటాన్ని మాలిన్య పరిచేటువంటి ప్రయత్నం చేస్తే అటువంటి వాళ్లకు హెచ్చరిస్తున్నాం అన , పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు.కాచం సత్యనారాయణ మాట్లాడుతూ
తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతోటి 2009, నవంబర్ 29 న కేసీఆర్ ను ఆమరణ దీక్షకు వెళుతున్నటువంటి సందర్భంలో అప్రజా స్వామికంగా అరెస్టు చేయడంతో తెలంగాణ రాష్ట్రం రాదేమో అని తెలంగాణ రాష్ట్ర



ఆకాంక్షను బలంగా చాటి చెప్పాలని ఎల్బీ నగర్ చౌరస్తాలో శ్రీకాంతాచారి ఒంటిమీద పెట్రోల్ పోసుకొని ఆత్మార్పణకు పూనుకున్నారన్నారు. ఆ రోజు నుండి నాలుగు రోజులు తను కొట్టుమిట్టాడి , ప్రాణాలు పోతే పోనీ నా ప్రాణం పోయిన పర్లేదు తెలంగాణ రాష్ట్రం రావాలని . ఒకవేళ నేను బతికుంటే మళ్ళీ తెలంగాణ కోసం మళ్ళీ కూడా చావడానికి సిద్ధమని చెప్పి చెప్పినటువంటి గొప్ప ఉద్యమ కారుడు శ్రీకాంత్ చారి అన్నారు. దాదాపు 1200 మంది అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నాం . కానీ తెలంగాణ సాధించిన తర్వాత కూడా ఇంకా పూర్తి ఫలాలు అందలేదని ఒక బాధ ఒకటి ఉన్నదన్నారు. ప్రాణాలను బలిపెట్టిన అమరులకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పడిన తరువాత కేసీఆర్ ప్రభుత్వం దాదాపు 400 కుటుంబాలను ఆదుకున్నదన్నారు. ఇంకా కొంతమందిని ఆదుకోవాల్సి ఉందన్నారు.పల్లె రవికుమార్ మాట్లాడుతూ నవంబర్ 29వ తేదీన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష పట్ల ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించినటువంటి దమన నీతి, అమానుషంగా వ్యవహరించిన తీరుకు కలత చెందినటువంటి అప్పటి విద్యార్థి నాయకుడైనటువంటి శ్రీకాంత్ చారి తన ఒంటిమీద పెట్రోలు పోసుకొని అంటించుకుని తెలంగాణ జాతిని సమస్త తెలంగాణని మేల్కొల్పటానికి ఒక ప్రేరణ నిలిచినటువంటి యోధుడన్నారు. మళ్లీ బతికే పరిస్థితి వస్తే మరొకసారైనా తెలంగాణ కోసం ఎన్నిసార్లైనా నేను చావటానికి సిద్ధమని ఆరోజు చెప్పుకొని చెప్పడం తెలంగాణ ఉద్యమంలో కీలక మైలురాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాము మహేందర్ యాదవ్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కిరణ్ కుమార్, ఇరుగు శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి కోదుమూరు దయాకర్ రావు, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి, కూర రమేష్, మేడికొండ పరమేష్, విజయ్, చిన్న గౌడ్, ఉప్పల శ్రవణ్, కాచం సాయి పాల్గొన్నారు.






# ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజి రెడ్డిని గెలిపించాలి

- జలమండలి కార్మికులకు ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి సంజీవ రెడ్డి పిలుపు



**విశ్వంభర, హైదరాబాద్ :** జల మండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికుల హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడే ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి గెలిపించాలని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు జి. సంజీవ రెడ్డి పిలుపునిచ్చారు. జలమండలి గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల సందర్భంగా హైదరాబాద్, ఐ.ఎన్.టి.యు.సి నగర కార్యాలయంలో మంగళవారం హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ కరపత్రం (యూనియన్ గత చరిత్ర, కార్యక్రమాలు, సాధించిన విజయాలు) విడుదల చేసారు. ఈ సందర్భంగా జి. సంజీవ రెడ్డి మాట్లాడుతూ హక్కులతోపాటు అన్ని రకాల శ్రామిక వర్గాలు ఉద్ధరించడం కోసమే ఐ.ఎన్.టి.యు.సి పని చేస్తుందని, దశాబ్దాలుగా జలమండలిలో కార్మిక హక్కులను సాధించడంలో, వారు సమస్యలను పరిష్కరించడంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ అగ్రస్థానంలో ఉందని, జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అనేక కార్మిక సంఘాలు విఫలమయ్యాయని, వేతనాలు పెంచడంలోగాని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఐ.ఎన్.టి.యు.సి కంగారు యూనియన్ విజయమని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్మికుల ప్రధాన సమస్యలతోపాటు హెల్త్ కార్డులు, ప్రమోషన్ చానల్ లేనటువంటి (క్యూ. ఏ. టీ) జె. టీ. ఓ. అప్గ్రేడేషన్ ఏ. టీ. ఓ ప్రమోషన్లు ఇప్పించుటకు జలనందలి యాజమాన్యానికి, ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, త్వరలో ప్రభుత్వంతో చేర్చించి ఉత్తర్వులు ఇప్పించడం జరుగుతున్నదని అయన వెల్లడించారు. త్వరలో జరగబోయే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో జలమండలి కార్మికులు తమ ఓటును కార్మిక పక్షపాతి మొగుళ్ళ రాజి రెడ్డి కి వేసి ఐ.ఎన్.టి.యు.సి, కాంగ్రెస్ జండాలు ఎగురవేయాలని జి. సంజీవ రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్ర శేఖర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి సి. హెచ్. సురేష్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి. భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రీ కె. రామ రాజు తదితరులు పాల్గొన్నారు.






# కొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు: ప్రధాని మోదీ

**డిల్లీ :** రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యంవచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు.
''చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యాంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నాను.
దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది'' అని పేర్కొన్నారు.
ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.



# డిల్లీలో నివసించడం ఇష్టం ఉండదు

## : నితిన్ గడ్కరీ



**డిల్లీ :** దేశ రాజధాని నగరం దిల్లీలో నివసించడం తనకు ఇష్టం ఉండదని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కాలుష్య స్థాయిలు పెరగడంతో ఇక్కడికి రావాలంటేనే విసుగు వస్తోందని తెలిపారు. కాలుష్యం కారణంగా ఇన్ఫెక్షన్ సోకుతుండటంతో తనకు హస్తినకు రావాలనిపించడంలేదని వ్యాఖ్యానించారు. దిల్లీలోని ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడారు. ''దిల్లీలో నివసించడం నాకు ఇష్టం ఉండదు. అక్కడి కాలుష్యంతో నాకు ఇన్ఫెక్షన్ సోకుతోంది. దిల్లీకి వస్తున్న ప్రతిసారీ కాలుష్యం ఎక్కువగా ఉండటంతో వెళ్లాలా? వద్దా అని ఆలోచిస్తుంటా. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గం. భారత్ ప్రస్తుతం రూ. 22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోంది. ఇది ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ, జీవావరణ శాస్త్రాల కోణం నుంచి సవాల్‌గా మారింది. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చు'' అన్నారు. మరోవైపు, దిల్లీలో గత నెలలో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో పెరగడంతో అక్కడి ప్రజలు ఉక్కిరిబిక్కిరైన విషయం తెలిసిందే. క్రమంగా అక్కడి గాలిలో నాణ్యత పెరుగుతోంది. మంగళవారం ఉదయం దిల్లీలో గాలి నాణ్యత సూచీ 274గా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# 'ఆనంద నిలయం అనంత స్వర్ణమయం' దాతలకు వీఐపీ బ్రేక్ దర్శనం: టీటీడీ




**విశ్వంభర, తిరుమల:** 'ఆనంద నిలయం అనంత స్వర్ణమయం' దాతలకు వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) బోర్డు నిర్ణయించింది. అనివార్య కారణాల వల్ల 2008లో 'ఆనంద నిలయం అనంత స్వర్ణమయం' రద్దు చేసినట్లు తితిదే వెల్లడించింది. అప్పట్లో 'అనంత స్వర్ణమయం' దాతలకు అర్చన అనంతరం దర్శనం కల్పించేవారని.. ప్రస్తుతం మార్పులు చేసి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు తితిదే పేర్కొంది. దాతలకు ఏడాదికి మూడు రోజులు బ్రేక్ దర్శనం, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు సమాచారం.






# నియంత పాలన నుంచి విముక్తి కల్పించిన నేత రేవంత్ రెడ్డి

**- ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్**

**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ప్రజా విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియంత పాలన నుండి ప్రజా పాలన అధికారం లోకి వచ్చిన ఈ రోజును తెలంగాణ ప్రజలు మరచిపోలేని రోజన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలందరూ అండగా ఉండాలన్నారు.దశబ్ద కాలం పాటు అణిచివేయబడిన ప్రజాసంఘాలకు స్వేచ్ఛ కల్పించిన రోజ ఇది అని చెప్పారు .తెలంగాణ లో చెపట్టిన కులగణన ఈ దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రము లో మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఇసుక క్వారీల్లో విజిలెన్స్ తనిఖీలు



**విశ్వంభర, భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ముందుగానే విషయం తెలుసుకున్న అధికారులు ఇసుక క్వాంటిటీని పెట్టకపోవడం గమనార్హం. గత కొంతకాలంగా విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక క్వారీలు ఒకేసారి ఆగిపోవడంతో పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. కాగా విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్న విషయం బయటకి తెలియకుండా క్వారి యజమానులు, అధికారులు జాగ్రత్తలు తీసుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




**విశ్వంభర, కొత్తపేట :** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు సుస్థిర భవిష్యత్తుపై భరోసా అనే అంశంపై మానస చిన్నారుల ఆరోగ్య వైకల్యాలు అధ్యయన సంస్థ, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాసంస్థల సంయుక్త అధ్వర్యంలో సెమినార్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీదేవి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవల సంస్థ నిర్దేశాల మేరకు, రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న జిల్లా న్యాయ సేవల సంస్థ లో మానసిక రోగులకు, మానసిక దివ్యాంగుల సేవల కొరకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పరుస్తున్నట్లు ప్రకటించారు.

## ప్రజాపాలన విజయోత్సవ సంబురాలు



**విశ్వంభర, జోగిపేట :** మున్సిపల్ పరిధిలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యములో జోగిపేట క్లాక్ టవర్ కూడలి నుండి బసవేశ్వర్ విగ్రము మీదుగా హనుమాన్ చౌరస్తా చేరుకొని అంగన్వాడీ, కార్యకర్తలు ఆశావర్కర్లు, మహిళా సంఘాల కార్యకర్తలు,విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మున్సిపల్ సిబ్బందికి పలు రకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు,మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య కమిషనర్ తిరుపతి కౌన్సిలర్స్ సురేందర్ గౌడ్, రంగ సురేష్,చిట్టిబాబు, దాకూరు శంకర్,నాగరాజ్ (నాని), చందర్, దుర్గష్,కో ఆప్షన్ మెంబర్ అల్లే శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ఆశావర్కర్లు, మహిళా సంఘాల కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సాధికారిక కార్యక్రమం

**విశ్వంభర, అంబర్‌పేట్ :** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అంబర్పేట్ డివిజన్ మున్సిపల్ గ్రౌండ్లో నిర్వహించిన దివ్యాంగుల సాధికారిక కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబర్ పెట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు అమృత ,కన్నె ఉమ రమేష్ యాదవ్, మహాలక్ష్మి , అధికారులు డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ దివాకర్, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రజిత తో కలిసి దివ్యాంగులకు 15 వీల్ చైర్స్, 30 ట్రై సైకిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ ఇవ్వడం మంచిదే కానీ వారికి ఎంతో ఉపయోగంగా ఉండే బ్యాటరీ వెహికల్స్ ఇస్తే బాగుంటుందని కమిషనర్, సంబంధిత అధికారులు స్పందించి మరో విడతలో బ్యాటరీ వీల్ చైర్స్ ఇస్తే బాగుంటుందన్నారు.



# విద్యా శాఖ మంత్రిని వెంటనే నియమించాలి

**పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి: ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ**

**విశ్వంభర, ఎల్బీనగర్ :** రాష్ట్రం లో విద్యా శాఖకు మంత్రి లేకపోవడంతో పాఠశాలలు, కళాశాలలో వసతులు ,సౌకర్యాలు లేక విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయి అని మహేశ్వరం నియోజకవర్గం బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి మురు కుంట్ల అరవింద్ శర్మ అన్నారు.

బిటిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఆర్. కె.పురం డివిజన్ అల్మాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలను డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను, విద్యార్థులకు మధ్యాహ్నము అందిస్తున్న భోజన నాణ్యత గురించి ప్రిన్సిపల్ అనిత, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.



అనంతరం అరవింద్ శర్మ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం ఏదో ఒక గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారంతో కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు ఆత్మహత్యకు పాల్పడుతూ మరణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, పెంబెరీ శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రమేష్ కుర్మా, జగన్ , శ్రీరాములు, శ్రీకాంత గౌడ్, నవీన్ గౌడ్, కుమార్, జాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా ఎంత మందిని బలి తీసుకుంటారు

**- బీజాపూర్ రోడ్డువిస్తరణ పనులు తక్షణమే చేపట్టాలి**

**విశ్వంభర, చేవెళ్ల :** బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళను సోమవారం తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఆమెను సన్మానించారు. వెంటనే బీజాపూర్ హైవే రోడ్డు పనులు వేగవంతంగా చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వాలు కూడా ఈ రోడ్డు పనులను చేయలేదని ఇప్పుడున్న అధికార ప్రభుత్వం వెంటనే ఈ రోడ్డు పనులను ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ రోడ్డు మార్గం నుండి రోజు రైతులు ఎక్కువ శాతం హైదరాబాదు లో తాము పండించిన పంటలు అమ్ముకోవడానికి సికింద్రాబాద్, మెహిదీపట్నం, గుడిమల్కాపూర్, మార్కెట్లకు వెళ్తారని రోడ్డు గుంతలమయం కారణంగా ప్రమాదాలకు కారణం అవుతూ మరణిస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణంగా



ఈ రోడ్డు విస్తరణ పనులు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అత్తెల్లి అనంతరెడ్డి, శంకర్, త్రినేత్ర, జై సింహా, రిషికేష్, శ్రీధం బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తాం : ఎమ్మెల్యే గండ్ర

**విశ్వంభర, భూపాలపల్లి :** దివ్యాంగులకు ప్రభుత్వం అందించే అన్ని పథకాలు వర్తింపచేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగులకు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. దివ్యాంగుల సమస్యలపై వచ్చిన ఆరోపణలపై విచారణ నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

**విశ్వంభర, వరంగల్ :** గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని అప్పులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మూడవ రోజు అర్బన్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గృహజ్యోతి, మహాలక్ష్మి, ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 మద్దతు ధర,ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలు ఇచ్చామని 22 శాతం ఉన్న నిరుద్యోగాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుంటి రజిని, కమిషనర్ ఈ జోన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్



వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ విజయ్ కుమార్, పెండెం లక్ష్మి, అంజలి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ ఎస్ ఎల్ ఎఫ్ , ఎంఈఓ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహం పరిశీలించిన విద్యా శాఖ కమిషనర్

**విశ్వంభర, మహబూబాబాద్ :** మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్య కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అనంతరం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ హై స్కూల్ లో పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి వసతి గృహంలో అందుతున్న సేవలు, చదువు, వసతుల వివరాల పిల్లలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలోని డైనింగ్ హాల్, స్టడీ రూమ్, వంటగది, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు,వారి వెంట



రెవెన్యూ డివిజన్ అధికారి మహబూబాబాద్ కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సైదా నాయక్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ సి ఓ లు, సంబంధిత ప్రిన్సిపల్, వార్డెన్లు తదితరులు ఉన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా తొడుసు వీరయ్య నియామకం

**విశ్వంభర, నార్కెట్ పల్లి :** చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బెండల పాడు గ్రామ వాసి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొడసు వీరయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం కు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరయ్య నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## రామన్నపేటలో ప్రజాపాలన విజయోత్సవాలు

**విశ్వంభర, రామన్నపేట :** మండలంలో ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమం సందర్భంగా మంగళవారం రామన్నపేటలోని ప్రభుత్వాసుపత్రిలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు (హెల్త్ చెకప్) చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓ, వైద్యులు, అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు

**విశ్వంభర, పెద్ద శంకరంపేట :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని పెద్ద శంకరం పేటలో మండల స్థాయి దివ్యాంగుల విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి వెంకటేశం చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీజీ హెచ్ఎం రాజేశ్వర్.. కాంప్లెక్స్ హెచ్ఎం. విట్టల్.. శ్రీనివాస్ ఎం ఐ ఎస్ సి సంపత్ రెడ్డి.విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై హరీష్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**విశ్వంభర, భూపాలపల్లి :** ములుగు జిల్లా వాజేడు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న హరీష్ తన సర్వీస్ రివాల్వర్ తో ఆత్మహత్య చేసుకున్న సంగతి ఆయన స్వస్థలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరుకొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లిలో ఎస్సై హరీష్ పార్థీవ దేహానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. హరీష్ మరణం వారి కుటుంబానికి, పోలీస్ శాఖకు లోటు తీరనిదని ఎమ్మెల్యే అన్నారు. చిన్న వయసులోనే ఎస్సై ఉద్యోగం సాధించి శాంతి భద్రతలను పరిరక్షించడంలో హరీష్ కీలక పాత్ర పోషించారన్న ఎమ్మెల్యే అన్నారు.



## విద్యుత్ ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు

**విశ్వంభర, భూపాలపల్లి :** జిల్లాలోనీ అడవులల్లో వన్య ప్రాణుల కోసం, పంట పొలాల రక్షణ నెపంతో పంట చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. మంగళవారం విద్యుత్ ఉచ్చులు, ప్రమాదాలపై ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ ఉచ్చుల వల్ల మనుషులకు జంతువులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరి కొంత మంది వన్యప్రాణులను వేటాడుట కొరకు కరెంట్ తీగలను ఉచ్చులుగా అమరుస్తున్నారని, దీంతో గతంలో కాటారం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్ చనిపోయారని, 4 రోజుల క్రితం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామ శివారులో తన వ్యవసాయ భూమి వద్దకు వెళుతుండగా అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ తీగల వల్ల అదే గ్రామానికి చెందిన మేకల రవి చనిపోయరని, జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదని, దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేసారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్పకొండ వద్ద ఏలే శివ నరేష్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహ పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో,భజన కార్యక్రమలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు,గురుస్వామి తల్లోజు ఆచారి మరియు ఆధ్యాత్మిక గురువులు శివనంద స్వామి గురువు విచ్చేసి స్వాములకు ,భక్తులకు ఆధ్యాత్మిక సందేశము చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,హనుమాన్ స్వాములు,శివ స్వాములు మరియు సన్నిదానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**విశ్వంభర, రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో ఇంటింటా సిపిఎం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యవర్గ సభ్యులు కందుల హనుమంతు, టౌన్ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ ఈనెల 15,16,17 తేదీలలో చౌటుప్పల్ లో జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలే మార్గమని, సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత గ్రామాలలో డ్రైనేజీ సమస్య, నీటి సమస్య సిసి రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. తక్షణమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించి నిధులు కేటాయించేంతవరకు పోరాటాల శరణ్యమని వారన్నారు.



## సాయిబాబా ఆశ్రమంలో స్వాములకు అన్న వితరణ

**విశ్వంభర, త్రిపురారం :** నాగార్జున సాగర్ నియోజకవర్గం, త్రిపురారం మండల కేంద్రములో బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా త్రిపురారం సాయిబాబా ఆశ్రమంలో స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గమంతా ఆపద్బాంధవుడులా అన్ని రంగాలలోనూ తన వంతు సహాయ సహకారాలు సేవా దృక్పథంతో అందిస్తూ ప్రజల మన్నలను అందుకుంటున్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపు మేరకు అందరి స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.




## మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాల మంజూరు

**విశ్వంభర, భూపాలపల్లి :** మున్సిపాలిటీ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు, వీధి వ్యాపారులకు ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ వేడుకలు సందర్భంగా బ్యాంక్ రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించాలన్న లక్ష్యం తో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడానికి బ్యాంక్ రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు రవీందర్, శ్రీను, రేణుక స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్లను విడుదల చేయాలి

**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ మరియు దళిత సంఘాల నాయకులతో కలిసి గత ప్రభుత్వం మంజూరు చేసిన దళితబంధు యూనిట్లను విడుదల చేయాలని స్థానిక ఎంపీపీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల జీవితాలను గొప్పగా మార్చాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ దళిత బంధు అనే పథకాన్ని రూపొందించారు. దళిత బంధు పథకం వల్ల వర్కర్లుగా పనిచేసిన వారు నేడు యాజమానులు అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం ఎన్నికల కోడ్ సందర్భంగా విడుదలైన దళిత బంధు యూనిట్లకు నిధులు వెంటనే విడుదల చేయాలని, దళిత బంధు పథకాన్ని కొనసాగించాలని ఆమనగల్లు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్యానాయక్ డిమాండ్ చేశారు.



## బాలికల పాఠశాలకు వాటర్ పైప్ లైన్



**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా మంచినీటి సౌకర్యం లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నరన్న విషయం తెలుసుకున్న వార్డ్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ మంగళవారం వాటర్ పైప్ లైన్ పనులకు మరమ్మత్తు చేయించారు. దీంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఉన్నారు.

### ఆరు గ్యారంటీలపై
## కళాబృందంచే ప్రజలకు అవగాహన



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గము ఆత్మకూరు ఎం మండలంలోని మొరిపిరాల, ఆత్మకూర్ టౌన్, మరియు పల్లెర్ల గ్రామలలో మంగళవారం రోజు సాంస్కృతిక సారధి కళాబృందం ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల ద్వారా అమలవుతున్న స్కీములను నాట్యము మరియు పాటల ద్వారా ప్రజల్లో చైతన్య పరుస్తూ,అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు ఏమ్.డి జహంగీర్, మందుల కృష్ణ,సూది లావణ్య, తాటిపాముల శంకర్, ఎర్ర చరణ్ రాజ్, గొల్లపల్లి కిట్టు, ఉప్పల శంకరయ్య, భూపతి సిద్దులు, వివిధ గ్రామాల ప్రజలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రక్తదానంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది: డా. ముస్తఫా




**విశ్వంభర, ఎల్బీనగర్ :** రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్యానికి గురికారని, మరింత రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఫైన్ వెవ్ చారిటబుల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ముస్తఫా అన్నారు. కార్తీక వనభోజనాలను పురస్కరించుకొని మియాపూర్ లోని ఆర్ .వి గెస్ట్ హౌస్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ల వరకు రక్త దానము చేయవచ్చని తెలిపారు. ప్రతి మనిషి సగటున మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. అనంతరం రక్తదానం చేయడం వల్ల ఉపయోగాలను వారందరికీ తెలియజేశారు. రక్తదాతలకు డాక్టర్ ముస్తఫా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమస్త ప్రతినిధి పి విజయ ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు




**విశ్వంభర, సూర్యాపేట :** ఎన్ ఎస్పీ క్యాంపు, హుజుర్ నగర్ లోని భవిత కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ విద్యాశాఖ ,సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమనకు మండల విద్యాధికారి సైదా అధ్యక్షత వహించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. అటు పిమ్మట మండల నోడల్ అధికారి మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు, ఉచిత ఆపరేషన్స్ మరియు అలోవెన్సెస్ తదితరములు అన్ని ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**విశ్వంభర, హోలియా :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంత్ చారి చిత్రపటానికి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నివాళులర్పించారు, అనంతరం నాగార్జున సాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా శీతాకాలం కాలం దృష్ట్యా సొంత ఖర్చులతో ప్రభుత్వ హాస్టల్లో చదువుకునే విద్యార్థిని,విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు అధికారులు నియోజకవర్గం హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్ల కోసం షెడ్యూల్ విడుదల

**విశ్వంభర, ఆమనగల్లు :** గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ ఆమోదంతో పోలింగ్ స్టేషన్‌ల జాబితాను ఎంపీడీవోలు ఏడిఈఎస్ తయారు చేసి ప్రచురించాలని ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి తెలిపారు. పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను తయారు చేయడం మరియు కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ ఆధ్వర్యంలో షెడ్యూలు విడుదల చేసిందని అన్నారు.

# మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

**- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**



**విశ్వంభర, చింతపల్లి :** మండల పరిధిలోని గోడుకొండ్ల, కుర్మపల్లి గ్రామాల్లో 15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండలం అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు, బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు మంజూరు చేసే విధంగా రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ముందుకు వెళుతున్నానని తెలిపారు. తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాలని ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్, పెద్దలు జానా రెడ్డి, రఘువీర్ రెడ్డి సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.

## నేడు మాజీ సీఎం రోశయ్య తృతీయ వర్ధంతి



**విశ్వంభర, హైదరాబాద్ ;** మాజీ ముఖ్యమంత్రి డా. కొణిజేటి రోశయ్య తృతీయ వర్ధంతి నేడు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ , హల్ నెం 4, హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ యొక్క వర్ధంతి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కార్యదర్శి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతిని పురస్కరించుకొని నేడు జరగనున్న వర్ధంతి సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, ఆర్య వైశ్య నాయకులూ , వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడిన మహాయోధుడు రోశయ్య అని , వారికి పెద్ద ఎత్తున నివాళులు అర్పించాలని కోరారు.

## ఆకస్మికంగా ఐకేపీ అంగన్వాడీ తనిఖీ



**విశ్వంభర, నెల్లికుదురు :** జిల్లా కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్ నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం, మునిగలవీడు, నెల్లికుదురు, గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకుంటూ, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా కేంద్రాలలో టార్పాలిన్లు తగిన ఏర్పాట్లను చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రైతు వివరాలను ఓపిఎంఎస్ లో ఎంట్రీ చేయాలన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు పడే సూచనలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అందుకు అనుగుణంగా ఏర్పాట్లను చేయాలన్నారు.ఎర్రబెల్లి గూడెంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న డైట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పౌష్టిక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, తమ పరిధిలో సామ్, మామ్ పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అంగన్వాడి కేంద్రంలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## మెప్మా భవనాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే

**విశ్వంభర, మెట్ పల్లి :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మహిళా సంఘ భవనానికి 50 లక్షలు మంజూరు చేశారు. సర్వాంగ సుందరంగా ముస్తాబైన మెప్మా భవనాన్ని మంగళవారం కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించాలని గత బిఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందించి అభివృద్ధి పనులను పూర్తి చేయించాలని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి నేటితో సంవత్సరం పూర్తి అవుతున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నా అని అన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణవీని సుజాత సత్యనారాయణ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్త సైన్స్ ఫేర్‌కు ఆమనగల్లు పాఠశాల విద్యార్థి



**విశ్వంభర, ఆమనగల్లు :** రంగారెడ్డి జిల్లా నుండి ఇన్స్పైర్ సైన్స్ ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పోటీకి ఆమనగల్లు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ బాలుర ఆమనగల్లు పాఠశాల కు చెందిన విద్యార్థి సునీల్ ఏఐ ఆర్టిఫిషియల్ విభాగం నుంచి ఎంపికయ్యారని ఎంఈఓ పాండు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా నుండి 12వ ఇన్స్పైర్ అవార్డ్స్ మాణిక్ ఎగ్జిబిషన్ 2023 24 లో భాగంగా సుమారు 650 పాఠశాలల నుండి ఎంపిక చేయబడిన సైన్స్ ఎగ్జిబిట్స్ ని ప్రదర్శించగా అందులో నుండి రాష్ట్రస్థాయి ప్రదర్శనకి ఎంపిక చేయబడిన 9 ఎగ్జిబిట్స్ లో ఒకటిగా ఆమనగల్లు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సునీల్ రోజువారి జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర అనే అంశంపై ఎంపికయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామస్వామి, కృష్ణయ్య, అశోక్ రెడ్డి, ఆచారి, మాధవి, మధుకర్, సుధాకర్, రమాదేవి, కుసుమలత, మెర్సీలియా, మాలతి, వనిత పద్మ , సల్మాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

**:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దివ్యాంగులకు పరికరాల పంపిణీ**

**విశ్వంభర, సంగారెడ్డి :** పటాన్ చేరు నియోజకవర్గం దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు సర్కిల్ పరిధిలోని 3 డివిజన్లకు సంబంధించిన 225 మంది దివ్యాంగులకు 17 లక్షల 97 వేల రూపాయలతో కొనుగోలు చేసిన వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, ట్రై సైకిళ్లను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సిఐ వినాయక్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.



## వాసవి మా ఇల్లు సేవలు అభినందనీయం



**విశ్వంభర, సంగారెడ్డి :** పేద ప్రజల కోసం వాసవి మా ఇల్లు చేస్తున్న సేవలు అభినందనీయమని టీజీ ఐసీసీ చైర్మన్ నిర్మల రెడ్డి అన్నారు. వాసవి మా ఇల్లు సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో 1100 మంది వసతి గృహ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని చెప్పారు. వాసవి మా ఇల్లు వ్యవస్థాపకులు తోపాదిఅనంత కిషన్ తృప్తిగా సేవలు చేస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ వసతి విద్యార్థుల కోసం వాసవి మా ఇల్లు సంస్థ ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్తక సంగం పట్టణ అధ్యక్షుడు పాండురంగం, కార్యదర్శి మదన్మోహన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన, సంతోష్‌కుమార్, కౌన్సిలర్ నాగరాజు, టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో బైండ్ల కులానికి న్యాయం చేకూర్చాలి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ నియమించింది. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని కలిసి బైండ్ల కులాన్ని సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా వెనుకబడిన కులంగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషన్ తో మాట్లాడుతూ 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19000 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారాని అవి తప్పుడు లెక్కలుగా పరిగణించి, ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 6 లక్షల పైచిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కోశాధికారి ముప్పాళ్ల సుధాకర్ లు పాల్గొన్నారు.

## పైడిపల్లిలో కాంగ్రెస్ నాయకుల సంబురాలు



**విశ్వంభర, పైడిపల్లి :** వరంగల్ మూడో డివిజన్ పైడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంవత్సరం గడిచిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు బోయిని ఐలయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇంకాస్త ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతుందని బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కె నాగరాజు తెలిపారు. మూడో డివిజన్ కార్పొరేటర్ జన్ను శిబారాణి అనిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మూడవ డివిజన్ పైడిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బోయిని ఐలయ్య, హనుమకొండ ఏలియా, జన్ను, అరుణాకర్, అనిల్ సుధాకర్ అభిషేకం హనుమకొండ ఏలియా యోహాన్ జన్ను ఎల్లయ్య లింగం సంపత్ గొల్లపల్లి రాము గట్టు బాలరాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు, డ్రైనేజీలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే శంకుస్థాపన



**విశ్వంభర, వర్ధన్నపేట :** నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిపాలన నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. 56వ డివిజన్ లోని గోపాలపూర్ గ్రామంలో కోటి నిధులతో సీసీ రోడ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మేయర్ సుధారాణిలు మాట్లాడుతూ దశల వారిగా అన్ని డివిజన్లలో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహకరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ, డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్యను తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్,56 డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు,55వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దం శివరాం, డివిజన్ మహిళ అధ్యక్షురాలు శనిగరం అనిత,గోదచాల సంధ్య,సీనియర్ నాయకులు,రుద్రోజు మరేంద్ర నాథ్,రమేష్ గౌడ్, పూర్ణచందర్,నాయకులు కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి



**విశ్వంభర, భూపాలపల్లి :** అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అవినీతిని నిర్మూలిద్దాం దేశాన్ని అభివృద్ధి చేద్దాం అనే నినాదంతో అవినీతి నిరోధక శాఖ రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లంచం ఇవ్వకండి అవినీతి నివారణకు మద్దతు ఇవ్వండని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. లంచం ఇవ్వవొద్దని, ఎవరైనా లంచం అడిగిన పక్షంలో అవినీతి నిరోధక శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. అవినీతి రహిత సమాజానికి, అవినీతి అంతం ప్రతి పౌరుడు బాధ్యతని అన్నారు.లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1064 తో పాటు ఈ దిగువ తెలిపిన నంబర్లు కు ఏ సమయంలో నైనా కాల్ చేయాలని ఆయన సూచించారు.

## భూపాలపల్లి జిల్లాలో ప్రజా విజయోత్సవాలు




**విశ్వంభర, భూపాలపల్లి :** ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన 2 కే రన్, మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై అవగాహనకు ఈ 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రజలు, యువతి, యువకులు పాల్గొన్నారు.

### కలుషితాహార ఘటనలపై
# సీఎం అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష జరపాలి

○ సీఎం రేవంత్ రెడ్డికి బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) విజ్ఞప్తి



విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలు, హాస్టళ్ళు , ప్రభుత్వ పాఠశాలల్లో తరచుగా జరుగుతున్న కలుషితాహార ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఉన్నతస్థాయి సమీక్ష చేయాలనీ, అందుకు సంబంధించిన నిబంధనలు, సంస్కరణలు చేపట్టాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ట్విట్టర్ ద్వారా ముఖ్యమంత్రిని ఒక లేఖ ద్వారా కోరినట్లు రాష్ట్ర అధ్యక్షులు డా. గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో దాదాపు 42 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని, దాదాపు 1200 మంది విద్యార్థులు అనారోగ్యంతో ఆసుపత్రిల పాలయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా అభివృద్ధి సంస్కరణల కోణంలో చూడాలని వారు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు తదితర విద్యా సంస్థల్లో జరుగుతున్న కలుషితాహార ఘటనలపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతుందనీ, పిల్లల తల్లిదండ్రులు జరుగుతున్న సంఘటనల పట్ల తీవ్ర ఆవేదనతో ఉన్నారని, గురుకులాలు, హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో వంట ఏజెన్సీల సమస్యలు పరిష్కరించి, వారికి ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని అన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి



**విశ్వంభర, భూపాలపల్లి** : ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసేవే లక్ష్యంగా పాటుపడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన 250 మంది కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు రూ 75 లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం ప్రజా ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకే సంక్షేమం పథకాలు అందుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)** : మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవంను ఘనంగానిర్వహించారు. మంగళవారం రోజు దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి ఆటల పోటీలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ జె రాములు నాయక్ మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులకు ప్రభుత్వ పరంగా రావల్సిన రాయితీలు వారికి వచ్చే విధంగా నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. దివ్యాంగుల విద్యార్థులను కూడా అందరి విద్యార్థులతో కలిపి బోధన చేయాలని వారిని అందరితో సమానంగా చూడాలనీ మండల విద్యాధికారి కొత్త మహా దేవరెడ్డి మాట్లాడూతు అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయటం జరిగింది.

### బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో
## అంబేడ్కర్ జీవితం-ఆశయం' పై స్మారకోపన్యాసం

**విశ్వంభర, బషీర్ బాగ్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఈనెల 6న 'అంబేడ్కర్ జీవితం ఆశయం' అనే అంశంపై స్మారకోపన్యాసం నిర్వహిస్తున్నట్లు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె.లింగయ్య, ప్రధాన కార్యదర్శి జి. జ్ఞానేశ్వర్లు తెలిపారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఈనెల 6న సాయంత్రం 6 గంటలకు ఈ స్మారకోపన్యాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు వెల్లడించారు.

## దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి




**విశ్వంభర, మహబూబాబాద్** ; మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ, దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మమనోధైర్యంతో విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో దివ్యాంగులు ముందుకు సాగాలని, కోరారు.

## హరీష్ రావు పై అక్రమ కేసులు అమానుషం

**: దేవి ప్రసాద్ రావు**




**విశ్వంభర, హైద్రాబాద్** : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు పై అక్రమ కేసులు నమోదు చేయడం అమానుషం అని మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ దేవి ప్రసాద్ రావు అన్నారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను ఏడాది దాటుతున్న అమలు చేయక పోవడంతో ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టి ఏడాది దినం జరుపుకోవడం షాడిస్ట్ చర్య గా భావిస్తున్నాం అని అన్నారు .పాలన వైఫల్యాలు, తెలంగాణ ను పోలీస్ రాజ్యంగా మార్చడం పట్ల ప్రతిపక్ష బాద్యత తో నిలదీస్తున్న బి ఆర్ ఎస్ నాయకత్వాన్ని ముఖ్యంగా కేటీఆర్, హరీష్ టార్గెట్ గా కేసులు నమోదు చేస్తున్నారు. మీరెన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రజల సమస్యలు, మీరు ఇచ్చిన హామీల అమలు అయ్యే వరకు బి ఆర్ ఎస్ పోరాటం ఆగదు కేసు ల నుండి ఎలా రక్షించుకోవాలో ఉద్యమకారులుగా మాకు తెలుసు అని ఇప్పటికైనా ఆరు గ్యారంటీ ల పై దృష్టి పెట్టాలి అని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)** : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన పలువురి లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం రోజు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు



**విశ్వంభర, వర్ధన్నపేట** : నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ కొత్తపేటలో సీసీ రోడ్లు,డ్రైనేజ్ నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు మంగళవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దశల వారిగా అన్ని డివిజన్లలో సైడ్ డ్రైన్స్, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్నామని, రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహకరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న డయల్ యువర్ ఎమ్మెల్యే ఫోన్ నంబర్ 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య నా దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తానన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ ఛార్జ్ షీట్

**విశ్వంభర, వరంగల్ :** రత్న హోటల్ వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిజెపి పార్టీ ఛార్జ్ షీట్ ను విడుదల చేసి ,అనంతరం మీడియా సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ గ్యారంటీల గారడీ 6 అబద్ధాలు 66 మోసాలు, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీల పేరుతో అనేక వాగ్దానాలు సుమారు 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మభ్య పెట్టి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, వరంగల్ జిల్లా పాదయాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ ప్రముఖ్ బన్న ప్రభాకర్ నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెంట్ పాపారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో
## దివ్యాంగుల దినోత్సవం



**విశ్వంభర, కేశంపేట :** వైకల్యం అనేది శరీరానికి కానీ సంకల్పానికి కాదని అన్నారు మండల విద్యా శాఖ అధికారి టి.మనోహర్. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఉన్న దివ్యాంగుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులకు డ్రాయింగ్, విల్ చైర్స్,బెలూన్ గేమ్స్ మొదలైన వాటిలో పోటీలు నిర్వహించడం జరిగింది.అనంతరం చిన్నారులకు బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 6 పథకాలు 66 మోసాలు



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఆత్మకూరు(ఎం), తుక్కాపురం, కూరెళ్ళ, ఖప్రాయపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాత్ర సహ ప్రముఖ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీ కారి కృష్ణ విచ్చేసి మాట్లాడుతూ2023 ఎన్నికలముందు 6హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా రోజుకో మాట మాట్లాడుకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఆత్మకూరు(ఎం)మండలానికి గత పాలకులు నేటి పాలకులు బునాదిగాని కాలువని పూర్తిచేయకుండా ఇక్కడ మోసం చేస్తున్నారు. ఇక్కడే ప్రజలు స్థానిక ఎన్నికలలో బీజేపీ పటము కట్టి తగిన బుద్ధి చెపుతారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజరాజ్ కాశినాద్, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, బొట్టుఅబ్బయ్య, బొట్టు కిష్టయ్య, దయ్యాలా కుమారస్వామి, బండారు సత్తనారాయణ, నాగం సతీరెడ్డి, సైరెడ్డి చంద్రారెడ్డి, పైళ్ళ ప్రశాంత్, మేడి సాగర్, సుదగాని శ్రీహరి, లోడి వెంకటేష్, బూడిద నరసింహ, కోలా ప్రవీణ్, యాసా వెంకటరెడ్డి, సాయి, మధు, పవన్ పాల్గొన్నారు.



**అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్బంగా కేశంపేట మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవనంలో దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిల్, వీలచైర్స్, యం. ఆర్ కిట్స్ పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.**

**- విశ్వంభర, కేశంపేట**

## తెలంగాణతో పాటు నియోజకవర్గానికి కీర్తి,ప్రతిష్టలు తేవాలి

### 2కే రన్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ పిలుపు




**విశ్వంభర, షాద్ నగర్ :** అభివృద్ధిలో ప్రతి ఒకరు భాగస్వామ్యం కావాలని, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలే ముఖ్యం అని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకుగాను మంగళవారం షాద్ నగర్ పట్టణంలో మున్సిపల్ శాఖ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ విజవంతం చేశారు. ఇందులో భాగంగా ఇండోర్ మినీ స్టేడియం వరకు 2రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యి మున్సిపల్ చైర్మన్,కమిషనర్, పట్టణ సీఐ తో కలిసి ర్యాలీని ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెలంగాణా రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి ,సంక్షేమ రంగాల్లో శరవేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ఇందుకు ఉదాహరనే రైతులకు రుణమాఫీ చేయడం అని గుర్తు చేశారు.ఆరు గ్యారెంటీలతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కె నరేందర్,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ ఆలీ బాబర్ ఖాన్,కౌన్సిలర్స్, కమిషనర్ వెంకన్న, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్,వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది, విద్యార్థులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈవో రవీందర్ నాయక్‌కు సన్మానం



**విశ్వంభర, హనుమకొండ :** జిల్లా అడ్వకేట్ కాలనీ ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్స్ సీఈవో రవీందర్ నాయక్ నీ ఆఫీస్ స్టాఫర్స్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య నాయకులు మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ జైంట్ కలెక్టర్ పర్సనల్ ఎస్పీ ఆర్డిఓ ఎస్సీలు డిఈ మొదలైన డిపార్ట్మెంట్స్ వాళ్లు రియల్ ఎస్టేట్ రంగంలో చిన్న వయసులోనే బంజారా లో రియల్ ఎస్టేట్ రంగంలో అంచలంచలుగా ఎదుగుతున్న రవీందర్ ను సన్మానించడం జరిగిందని ఆకృతి ఇన్ఫ్రా డెవలపర్ స్టాఫర్స్ శాలువా బొకే స్వీట్ బాక్సులతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, భాస్కర్ రెడ్డి, జిఎం లావుడియా రాజు నాయక్, లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జిఎం అశోక్, డి జి ఎం భూక్య మోహన్, తిరుపతి నాయక్ ,సుమన్ నాయక్, టెలికాలర్స్ భావన, ప్రవళిక, వంట సెక్షన్ మానస అకౌంటెంట్ అనిల్ ఏజీఎం ఎంఎం మొదలైన వారు పాల్గొని రవీందర్ నాయక్ ని శుభాకాంక్షలు తెలిపారు .

## రాచకొండకు సాగునీరు అందించాలి

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేత



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని రాచకొండ ప్రాంతంలో సాగు తాగు జలాలకు రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించి శాశ్వతం పరిష్కారం చూపాలని కోరారు. రైతులు జీవన ఉపాధి లేక పట్టణాలకు వలస వెళ్లి పోతున్నారు. వర్షాభావ పరిస్థితులపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వం ప్రతిపాదనలు చేసి అమలుకు నోచుకోలేక పోయింది.. పాలమూరు రంగారెడ్డి చర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి లిఫ్ట్ ద్వారా రాచకొండలో రిజర్వాయర్ నీటిని నింపి మునుగోడు ప్రజలకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మందుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, కొను రెడ్డి నరసింహ, దోనూరు జైపాల్ రెడ్డి,నోముల మాధవరెడ్డి, ఉప్పల కృష్ణ, మునగాల రమణారెడ్డి,రాచ కొండ రమేష్, చిలువేరు అంజయ్య, గజం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి



**విశ్వంభర, నల్గొండ :** మహిళలను ఆర్థికంగా బలపరిచేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన వారోత్సవాల లో భాగంగా పట్టణంలోని స్థానిక మెప్మా కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ ఇందిరా మహిళా క్యాంటీన్ ను మంగళవారం మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ఉత్సవాలను పురస్కరించుకొని మహిళా సంఘాలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తుందని ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. మహిళలను ఆర్థికంగా బలపరిచేందుకు మూడు కోట్ల 30 లక్షల 50వేల రూపాయలను మహిళా సాధికారతకు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముస్తక్ అహ్మద్, మాతంగి సత్య నారాయణ మహిళలు చిత్రం ధనమ్మ అంతటి అండాలు నీలకంత లింగమ్మ చిత్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపూర్ గ్రామంలో
## అయ్యప్ప పడిపూజ

**విశ్వంభర, తలకొండపల్లి:** వెంకటాపూర్ గ్రామంలో అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి హాజరై స్వాములకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకటాపూర్ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, అయ్యప్ప స్వాములు శేఖర్ రెడ్డి, రవి, శేఖర్, సురేష్ రెడ్డి స్వామి, వినయ్, లాల్ కుమార్, వెంకటేష్, మహేష్ స్వామి, కార్తీక, అంతారం శ్రీను తదితరులు ఉన్నారు.

## జాతీయ బీసీ సంఘం మండలాధ్యక్షులుగా ఎగుర్ల కర్ణాకర్



**విశ్వంభర, రాజన్న సిరిసిల్ల :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షులుగా ఎగుర్ల కర్ణాకర్ ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సంఘం బలోపేతానికి కి కృషి చేయాలని పేర్కొన్నారు.బీసీల సమస్యలపై కొట్లాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్,అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ అరుణ్ తేజ చారి,వేములవాడ రూరల్ మండలం అధ్యక్షులు దానే తిరుపతి,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీల పాలకవర్గ ప్రమాణ స్వీకారం



**విశ్వంభర, కల్వకుర్తి :** కల్వకుర్తి, ఆమనగల్ మార్కెట్ కమిటీల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమలకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీ చంద్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల శ్రేణులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు.

# తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారికి ఘన నివాళులు


రంగారెడ్డి జిల్లా కోర్టులో..



సంగారెడ్డి : చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో..

**వి శ్వంభర, హైదరాబాద్ ;** తెలంగాణ తెచ్చింది కేవలం విద్యార్థులు, ఉద్యోగులు మాత్రమేనని రాష్ట్ర ఫలాలు కేవలం విద్యార్థి ఉద్యమ నాయకులకు చెందాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కేవలం కల్వకుంట్ల కుటుంబం తెచ్చింది అని రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకోవడం చాలా విడ్డూరంగా ఉందని తెలంగాణ రాష్ట్ర సాధనలో కల్వకుంట్ల కుటుంబం పాత్ర చాలా చిన్నది అని దాన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని లేదని అన్నారు. ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని అదేవిధంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల బోర్డు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. వేలాదిమంది విద్యార్థులు తమ ప్రాణాలను పన్నంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారని వాళ్ళందర్నీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల చేసి రాష్ట్ర అధ్యక్షులు గజ్జలకాంతం, జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వట్టికూర రామారావు గౌడ్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి,తెలుగు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుడిపల్లి రవి, ఓయూ జెఏసి నాయకులు రహీం, బద్రి, దర్శనం జాన్, బొమ్మెర స్టాలిన్, కంచర్ల బద్రి,బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదుగుల శివ,దేవరకొండ నరేష్ జోగు గణేష్ నక్క మహేష్ బైరపోగు సాంబశివుడు వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు పాల్గొన్నారు.

### ప్రాణత్యాగం చేసిన తొలి అమరుడు శ్రీకాంతాచారి

**ఎల్బీనగర్ :** అమరుడు శ్రీకాంతచారి 15వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల జేఏసీ నేతలు కొంతం గోవర్ధన్ రెడ్డి, ఉపేంద్ర, శ్రీధర్ రెడ్డి మంత్రి రవీందర్రావు అరుణ్ కుమార్ ప్రదీప్, సదానందం, వంశి, బిక్షమయ్య, నర్సింగోజు నరేష్ కుమార్ వేణుగోపాల్ రెడ్డి శ్రీ లక్ష్మి దేవి గారు, మాధవి లత గారు, రమేష్ లింగారెడ్డి నివాళులర్పించారు.

### కాసోజు శ్రీకాంతాచారికి నివాళులు అర్పించిన నీలం మధు

**సంగారెడ్డి :** మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులూది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మ బలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని అన్నారు.




### శ్రీకాంతాచారి ప్రాణ త్యాగం వల్లనే తెలంగాణ

**కడ్తాల్ :** శ్రీకాంతాచారి వర్ధంతి కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని తెలిపారు. రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు నరసింహ, లక్ష్మణాచారి, శ్రీను నాయక్, పాండు నాయక్, రామచంద్రయ్య, మహేష్, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాంతాచారికి నివాళులు

**మీరు పేట్ :** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్టపై గల అమరవీరుల స్తూపం వద్ద శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ యస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బిఆర్ యస్ పార్టీ నాయకులు జమాల్పూర్ బాలరాజు, గోపి యాదవ్, యువ నాయకులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడలో..

**మిర్యాలగూడ :** తెలంగాణ ఉద్యమాన్ని రగిలించిన తెలంగాణ అమరవీరుడు కాసో శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సభ మహాత్మ జ్యోతిరావు పూలే భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శిరసనగండ్ల ఈశ్వర చారి అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ శ్రీకాంతాచారి మరణం వృథా కాలేదు తెలంగాణ సాధన జరిగింది. తెలంగాణలో శ్రీకాంతాచారి ఆశయాలు ఇంకా పూర్తికాలేదు ఆయన ఆశయ సాధన కోసం పాలకవర్గాలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ నాయకులు దాసరాజు, జయరాజు, కోలా సైదులు, బంటు సైదులు తదితరులు పాల్గొన్నారు.


కడ్తాల్ మండల కేంద్రంలో..


మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..


మిర్యాలగూడ మహాత్మ జ్యోతిరావు పూలే భవన్‌లో..



## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**విశ్వంభర, ములుగు :** మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, కళాశాల పాకాల కొత్తగూడా, ములుగును ఆకస్మికంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంగళవారం తనిఖీ చేశారు. గురుకులాన్ని అంతకముందు సందర్శించిన పిల్లలకు రూ. 60 వేలు విలువగల క్రీడా సామాగ్రిని సమకూరుస్తానని హామీ ఇచ్చిన మేరకు మంగళవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు క్రీడా సామాగ్రిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలలోని పరిసరాలను భోజనశాలను మౌలిక వసతులను పరిశీలించారు. ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డిని ప్రశంసించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రసంగించారు.

## ఆశాలకు రూ.18 వేల కనీస వేతనం నిర్ణయించాలి




**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, మునిపంపుల గ్రామంలోని పిహెచ్.సి ముందు ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేసి, మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్లకు స్థిర వేతనం 18 వేల రూపాయలుగా నిర్ణయించాలని, గతంలో ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ముందు ఆశా కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. అనంతరం మండల వైద్యాధికారి అశ్విన్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మేడి అనిత, నకిరేకంటి సుమలత, జానకి, మామిండ్ల లక్ష్మి, శృతి, రేణుక, పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల సమస్యను పరిష్కరించండి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** ఆటో, లారీ, కారు యజమానులు, డ్రైవర్లు, వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి కోరారు. ఐఎన్ టీ యూసీ కి అనుబంధమైన తెలంగాణ స్టేట్ ఆటో డ్రైవర్స్ , వర్కర్స్ యూనియన్, తెలంగాణ స్టేట్ కార్ డ్రైవర్స్ , వర్కర్స్ యూనియన్ , తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ , తెలంగాణ స్టేట్ ట్రాన్స్పోర్ట్ లారీ ఓనర్స్ మరియు డ్రైవర్స్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం మధుయాష్కీ గౌడ్ ని కలిశారు. తమ సమస్యలను వివరించి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. దీంతో స్పందించిన మధుయాష్కీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి ఆయా యూనియన్ల ప్రతినిధులు వివరించిన సమస్యలను మంత్రి కి తెలిపారు. ప్రతినిధులు నరసింహారెడ్డి , రామకృష్ణారెడ్డి , మల్లేష్ గౌడ్ రాజేందర్రెడ్డి తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబిత



**విశ్వంభర, జల్ పల్లి:** మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మున్సిపాలిటీ ప్రీమియర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కి కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై షాది ముబారక్ 201, కల్యాణ లక్ష్మి 30 చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వచ్చి సంవత్సరం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన మాట ఏడ వేసిన గొంగడి ఆడనే ఉందని, ఆడపిల్ల పెళ్లి చేసిన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, బాలాపూర్ ఎమ్మార్వో ఇందిరా దేవి, జలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్ రామ్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీ, పీఎన్డీటీ చట్టం పటిష్ఠంగా అమలు చేయాలి



**విశ్వంభర, భూపాలపల్లి:** పిసి, పిఎన్డిటి చట్టం పటిష్టంగా అమలు చేయాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పోలీస్, స్వచ్ఛంద సంస్థల తో పిసి అండ్ పిఎన్డిటి, మాతా శిశు మరణాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అజాంనగర్, కాళేశ్వరం, చిట్యాల, మహా ముత్తారంలలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నదని, ఆ ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు మిర్వహించాలని సూచించారు. అంగన్ వాడి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు టీముల ఏర్పాటు ద్వారా నిరంతరం తనిఖీలు చేపట్టాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. తొలికాన్పులో అమ్మాయి జన్మించడం వల్ల రెండో కాన్పులో మళ్ళీ అమ్మాయి పుడుతుందని గర్భ విచ్ఛిత్త చేస్తున్నారని, తొలి కాన్పులో అమ్మాయి పుట్టిన కుటుంబాలను గుర్తించి అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## ఘనంగా గాయత్రి యజ్ఞం



**విశ్వంభర, అచ్చంపేట:** అచ్చంపేటలోని భ్రమరాంబ దేవాలయం నందు గాయత్రి పరివార్ కుంజ్ హరిద్వార్ ద్వారా 40 జంటలతో ఘనంగా గాయత్రి యజ్ఞం జరిపినారు. ఏకాదశి పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో 300మంది భక్తులు పాల్గొన్నారు.


**రవీంద్ర భారతి మినీ ఆడిటోరియంలో అసిపె దీర్ఘకావ్యం పుస్తకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న తదితరులు.**
**- విశ్వంభర, హైదరాబాద్**



## రాజ్యసభలో దేశ ప్రజల ఆరోగ్య రుగ్మతలపై ప్రశ్నించిన ఎంపీ రవిచంద్ర

**విశ్వంభర, హనుమకొండ :** రాజ్యసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా జరిగిన చర్చలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మానసిక ఆరోగ్య రుగ్మతలపై ప్రజలలో అవగాహన, శ్రేయస్సు పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాలు,చిన్న పట్టణాలలో ఎటువంటి చర్యలు చేపట్టారని ప్రశ్నించారు. ఈ విషయంలో ఆశా వర్కర్స్, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారా అని అడిగారు. ఈ సమస్య నివారణకు తీసుకుంటున్న చర్యలేమిటని ప్రశ్నించారు. అందుకుంటున్న సాంకేతిక సహాయమేమిటి? కేటాయించిన నిధులెన్ని? అని అడిగారు. అంతేగాక ఎంపీ రవిచంద్రతో పాటు ఇతర సభ్యుల ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా,సహాయ మంత్రి ప్రతాపరావు గణపత్ రావు జాదవ్ బదులిచ్చారు.

## అడిషనల్ డీసీపీ పోలీస్ స్టేషన్ తనిఖీ

**విశ్వంభర, ఆమనగల్లు :** శంషాబాద్ అడిషనల్ డిసిపి రామ్ కుమార్ బుధవారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులు, కేసులు యొక్క వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. మండలంలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రమోద్ కుమార్, ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ ఘనాపాటి రోశయ్య

**ఆర్థిక వ్యవహారాల్లో దిట్ట..**

ప్రభుత్వం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ... పాలనా వ్యవహారాలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సమన్వయం చేసుకుంటూ, ఆర్థిక పరమైన ఇబ్బందుల్ని అధిగమించేలా చూడటంతో రోశయ్య దిట్ట. సంక్షేమ పథకాల్ని, అభివృద్ధి కార్యక్రమాల్నీ సమన్వయం చేసుకోవడం ఏ ప్రభుత్వానికైనా కత్తిమీద సామే. సంక్షేమానికి పెద్ద పీట వేయకపోతే రాజకీయంగా పార్టీకి ఇబ్బంది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోతే రాష్ట్రం వెనకబడుతుంది. ఆ రెండింటినీ సమతూకం చేస్తూ... ప్రభుత్వ ప్రాధాన్యాలు అమలయ్యేలా చేయడంలో రోశయ్య అనుభవం, లౌక్యం ఎంతగానే ఉపయోగపడేవి. అందుకే ముఖ్యమంత్రి ఎవరైనా... ఆర్థిక మంత్రి పదవి రోశయ్యనే వరించేది. అలాగని విషయాన్ని గట్టిగా చెప్పాల్సి వచ్చినప్పుడు రోశయ్య వెనక్కు తగ్గేవారు కాదని ఆయన సహచరులు, కలసి పనిచేసిన అధికారులు చెబుతారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో సంక్షేమం పాలు ఎక్కువైందనిపించినప్పుడు... అది మరీ మితిమీరితే వచ్చే ఇబ్బందుల గురించి సుతిమెత్తగానే హెచ్చరించారని ఒక అధికారి తెలిపారు. రేషన్ దుకాణాల్లో సరఫరా చేసే సబ్సిడీ బియ్యం ధర తగ్గించాలని వైఎస్ నిర్ణయం తీసుకున్నప్పుడూ...ముందే తనను సంప్రదించి ఉండాల్సిందని ఆయన తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగానే చెప్పారని అప్పట్లో ఆయనతో పనిచేసిన మరో అధికారి పేర్కొన్నారు.




నిండైన రూపం, తెలుగుదనం ఉట్టిపడే ఆహార్యం, మాటల్లో మాధుర్యం, చేతల్లో చాణక్యం, ఇలా అన్నీ కలగలిపిన వ్యక్తే కొణిజేటి రోశయ్య. పల్లె నుంచి దిల్లీ స్థాయికి ఎదిగినా ఎప్పుడూ మూలాలు మరువలేదు. అందరికీ తలలో నాలుకలా వ్యవహరించే స్వభావం గలవారు. తనదైన వాగ్ధాటితో ప్రతిపక్షం దూకుడుకు కళ్లెం వేయగలిగేవారు.















**ముఖ్యమంత్రులు మారినా రోశయ్య స్థానం పదిలం..**

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... ముఖ్యమంత్రులు మారేవారేమోగానీ... మంత్రివర్గంలో రోశయ్య స్థానం మాత్రం పదిలం. ఆయనకు కీలక స్థానం దక్కడానికి అందరికీ తలలో నాలుకలా వ్యవహరించే స్వభావమే కారణం. లౌక్యం, సమయస్ఫూర్తి, వాక్చాతుర్యం ఆయన ఆయుధాలు. బహుముఖప్రజ్ఞ, కార్యదక్షత, పార్టీ పట్ల అంకితభావం, విధేయత ఆయన బలాలు. ప్రతిపక్షంలో ఉండి అధికారపక్షంపై పదునైన వాగ్బాణాలు సంధించగలరు... అధికారపక్షంలో ఉన్నప్పుడూ తన వాగ్ధాటితో ప్రతిపక్షం దూకుడుకు కళ్లెమూ వేయగలరు. అందువల్లే ఎలాంటి రాజకీయ నేపథ్యంలేని కుటుంబం నుంచి వచ్చినా, అంగ బలం, వర్గబలం లేకపోయినా ఉన్నత పదవులు పొందగలిగారు.

**డొంకలు, కాల్వగట్లపై నడిచి.. చదువు**

రోశయ్య ఒకటి నుంచి అయిదో తరగతి వరకు వేమూరులో, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు పెరవలిలో, తొమ్మిది, పది తరగతులను కొల్లూరులో పూర్తిచేశారు. పెరవలిలో చదువుకునేటప్పుడు బస్సు సౌకర్యం లేక కాలినడకన డొంకలు, కాల్వగట్లపై నడిచి వెళ్లేవారు. రోశయ్యకు అపారమైన దైవభక్తి ఉండేది. స్వగ్రామంలో ఆలయాల నిర్మాణం, అభివృద్ధికి తనవంతు సహకారమందించారు.

**విద్యార్థి నాయకుడిగా..**

గుంటూరు వంటి రాజకీయ చైతన్యంగల జిల్లా నుంచి విద్యార్థి నాయకుడిగా, ఆచార్య ఎన్జీ రంగా శిష్యుడిగా రాజకీయ ఓనమాలు దిద్దుకుని... అంచెలంచెలుగా అత్యున్నత స్థాయికి ఎదిగారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా పదవులు అధిరోహించారు. కాంగ్రెస్ పార్టీలో ఈతరం నాయకులంతా 'పెద్దాయన'గా పిలుచుకునే కొణిజేటి రోశయ్య సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం నిరుపమానం. 1964లో వేమూరులో పంచాయతీ వార్డు సభ్యునిగా మొదలైన ఆయన రాజకీయ ప్రయాణం... అయిదు దశాబ్దాల పాటు అప్రతిహతంగా కొనసాగింది. నవ యువకుడిగా జై ఆంధ్ర ఉద్యమంలో పాల్గొన్నారు.

గుంటూరులోని హిందూ కాలేజీలో డిగ్రీ చదివే రోజుల్లో ఆయనకు రాజకీయాల పట్ల ఆసక్తి పెరిగింది. దీనివల్ల అప్పుడప్పుడు క్లాసులకు డుమ్మా కొట్టినా... చదువులో ఎప్పుడూ వెనుకబడేవారు కాదు. హిందూకాలేజీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో అప్పట్లోనే పక్కాగా వ్యవహరించేవారు. అప్పట్లో శ్రీనగర్‌లో జరిగిన జాతీయ విద్యార్థి సదస్సుకు రోశయ్య నేతృత్వంలో బృందం వెళ్లింది. అక్కడి నుంచి రోశయ్య, ఇతర విద్యార్థులు దిల్లీ వెళ్లి తీన్‌మూర్తి భవన్‌లో ప్రధాని నెహ్రూని కలిశారు. రాజకీయాల్నే కెరీర్‌గా ఎంచుకోవాలని అప్పుడే నిర్ణయించుకున్నారు.

**ఆచార్య రంగా దగ్గర రాజకీయ పాఠాలు..**

స్వాతంత్య్ర సమరయోధుడు ఆచార్య ఎన్.జి.రంగా శిష్యరికం రోశయ్య ఉన్నత విలువలు కలిగిన నాయకుడిగా ఎదిగేందుకు తోడ్పడింది. ఆయన నిడుబ్రోలులో రంగా స్థాపించిన రైతాంగ విద్యాలయంలో రాజకీయ పాఠాలు నేర్చుకున్నారు. రంగా, గౌతు లచ్చన్నల ప్రభావంతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పేవారు. నిజాం పాలన నుంచి హైదరాబాద్‌కి విముక్తి లభించాక... విశాలాంధ్ర ఏర్పాటు లక్ష్యంగా చర్చలకు అక్కడి నాయకులు వి.బి.రాజు, కొత్తూరి సీతయ్య గుప్త, బూర్గుల రామకృష్ణారావు తదితరులు గుంటూరుకి వచ్చినప్పుడు వారి ఆతిథ్యానికి ఏర్పాట్లు చేయడంలో రోశయ్య క్రియాశీలకంగా వ్యవహరించారు. ఎన్జీ రంగా స్థాపించిన కృషికార్ లోక్‌పార్టీలో ఆ తర్వాత ఆయన చురుగ్గా పనిచేశారు.

**చెన్నారెడ్డికి ఆత్మబంధువు..**

చెన్నారెడ్డి, రోశయ్య అత్యంత సన్నిహితంగా, ఆత్మబంధువుల్లా మెలిగేవారు. చెన్నారెడ్డి అంటే రోశయ్య అత్యంత గౌరవం చూపించేవారు. 1989లో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న చెన్నారెడ్డి... అప్పటి ఎన్నికల్లో రోశయ్య ఇంటి నుంచే తన రాజకీయ వ్యూహాల్ని, ప్రచార ప్రణాళికల్ని అమలు చేశారు. ఆ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక... రోశయ్యను తన మంత్రివర్గంలోకి తీసుకుని కీలకమైన ఆర్థిక, రవాణా, విద్యుత్ శాఖల్ని అప్పగించారు. చెన్నారెడ్డిపై తనకున్న గౌరవాన్ని, కృతజ్ఞతా భావాన్ని ఎప్పుడూ దాచుకునేవారు కూడా కాదు.

**అంజయ్య నుంచి రాజశేఖర్‌రెడ్డి వరకు..**

అంజయ్య, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గాల్లో రోశయ్య కీలకమైన శాఖల్ని నిర్వహించారు. సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, ఏకంగా 16 సార్లు శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే ఎలాగూ రోశయ్యదే అన్నంతగా ముద్ర పడిపోయింది. ముఖ్యమంత్రిగా ఎవరున్నా... వారికి విధేయంగా ఉంటూ, వారితో సమన్వయం చేసుకుంటూ వెళ్లడమే తప్ప, వారు రాజకీయంగా తనకంటే సీనియర్లా, జూనియర్లా అన్న భేషజాలకు ఆయనెప్పుడూ పోలేదు. అందరికీ సలహాలిస్తూ, తలలో నాలుకలా వ్యవహరిస్తూ అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారు. క్లిష్టమైన సమస్య ఏది వచ్చినా... రోశయ్యకు అప్పగిస్తే సులువుగా పరిష్కరిస్తారన్న భరోసా ముఖ్యమంత్రుల్లో ఉండేది. ఆయన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డికి కూడా అంతే ఆప్తుడిగా ఉండేవారు. ఒక దశలో 65 కమిటీలకు ఛైర్మన్‌గా వ్యవహరించేవారు. వయోభారాన్ని లెక్క చేయకుండా, తనకు అప్పగించిన బాధ్యతల్ని చిత్తశుద్ధితో నిర్వహించేవారు.1983లో ఎన్టీఆర్ ప్రభంజనంలో కాంగ్రెస్‌పార్టీ దాదాపుగా తుడిచిపెట్టుకుపోగా, రోశయ్య శాసనమండలిలో తన వాగ్ధాటితో ఆ పార్టీకి లోటు లేకుండా చేశారు.

**కృష్ణా వరదల్లో రాత్రంతా సచివాలయంలోనే..**

రోశయ్య సీఎంగా బాధ్యతలు చేపట్టాక మరుసటి నెలలోనే కృష్ణానదికి కనీవినీ ఎరుగని రీతిలో వరదలు వచ్చాయి. శ్రీశైలం ప్రాజెక్టులోకి లక్షల క్యూసెక్కుల వరదనీరు పోటెత్తింది. ప్రవాహవేగానికి డ్యామ్ కొట్టుకుపోతుందేమోనని భయపడ్డారు. వేలాది గ్రామాలు జలమయమయ్యాయి. ప్రాణనష్టం, అపారంగా ఆస్తి నష్టం సంభవించింది. ఆ విపత్కర పరిస్థితుల్లో రోశయ్య అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. వరద పోటెత్తిన రోజు ఆయన రాత్రంతా సచివాలయంలోనే ఉండి... పరిస్థితిని సమీక్షించారు. ఆ వయసులోనూ ఆయన ముఖ్యమంత్రిగా అన్ని శాఖల మంత్రులు, అధికారులతో తరచూ సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు. క్షేత్ర స్థాయి పర్యటనలతో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకునేవారు.

**కమిటీల్లో, సబ్ కమిటీల్లో కీలక బాధ్యతలు..**

సుదీర్ఘ రాజకీయ అనుభవం..అనేక మంది సీఎంల దగ్గర వివిధ శాఖల మంత్రులుగా పనిచేసిన రోశయ్య వివిధ అంశాలపై ముఖ్యమంత్రులు వేసిన కమిటీలు, సబ్‌కమిటీల్లో సైతం కీలక బాధ్యతలు నిర్వహించారు. 2009 ఎన్నికలకు ముందు అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలంగాణ అంశంపై కమిటీ వేశారు. దీనికి రోశయ్యను ఛైర్మన్‌గా నియమించారు. తన రాజకీయ చాతుర్యంతో ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించిన ఆయన తన పనితీరుతో స్వపక్షంలో మార్కులు పొందేవారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే టీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. మలిదశ తెలంగాణ ఉద్యమం ఊపందుకుంది. నాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటన చేసింది రోశయ్య హయాంలోనే.

**అచ్చ తెలుగు ఆహార్యం..**

రోశయ్య ఆజానుబాహుడు... స్పష్టమైన ఉచ్చారణ... మనిషి ఎంత గంభీరమో... మనసు అంత సున్నితం. ఆయన ఎప్పుడూ తెల్ల పంచె, లాల్చీ ధరించి అచ్చతెలుగు ఆహార్యంతో... తెలుగుదనానికి చిహ్నంగా ఉండేవారు. లోక్‌సభలోనూ తెలుగులో మాట్లాడేవారు.అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా... సభలో ఆయన మాట్లాడుతుంటే విపక్ష పార్టీ సభ్యులూ శ్రద్ధగా వినేవారు. తనదైన శైలిలో చెణుకులతో, పిట్టకథలతో ప్రత్యర్థుల మాటల దాడిని తిప్పికొట్టేవారు. సభలో గంభీర వాతావరణం నెలకొన్నప్పుడూ ఆయన తనదైన శైలిలో చెణుకులతో వాతావరణాన్ని తేలిక పరిచేవారు.

**అందరికీ సన్నిహితుడు.. నిరాడంబరుడు..**

మంత్రిగా, పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఏ పదవిలో ఉన్నా... రోశయ్య నిరాడంబరంగానే ఉండేవారు. అందరితో సన్నిహితంగా మెలిగేవారు. ఎవరైనా తనను విమర్శించినా, తనకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించినా మనసులో పెట్టుకునేవారు కాదు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కేబినెట్‌లో మంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి అప్పట్లో ఒక అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ''వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మరణించాక... నిర్వహించిన మంత్రివర్గ సమావేశానికి సీనియర్ మంత్రిగా రోశయ్య సారథ్యం వహించారు. వై.ఎస్. మృతికి సంతాప తీర్మానాన్ని ఆమోదించేందుకు ఆ సమావేశం జరిగింది. జగన్‌ను తదుపరి ముఖ్యమంత్రిగా ప్రతిపాదిస్తూ తీర్మానం చేయాలని నేను సూచించాను అప్పటి సీఎస్ కొంత వారించారు. నేను అలాంటి ప్రతిపాదన చేయడం ఆయనకు కొంత ఇబ్బందికరమే. కానీ తర్వాత ఆయన ముఖ్యమంత్రి అయ్యాకా ఆ విషయాన్ని మనసులో పెట్టుకోకుండా, నాపై ఆదరాభిమానాలు చూపించారు'' అని పేర్కొన్నారు.తన విలక్షణమైన వ్యవహార శైలి, హుందాతనంతో ఆయన అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్నారు.

**అమీర్‌పేటతో అవినాభావ సంబంధం**

మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు హైదరాబాద్‌లోని అమీర్‌పేటతో అవినాభావ సంబంధం ఉంది. 1978లో ఆయన అమీర్‌పేటలోని శ్యామ్‌కరణ్ రోడ్డులో అద్దె ఇంట్లో ఉండేవారు. తర్వాత 1982లో ధరంకరం రోడ్డులోని సొంత ఇంటికి మారారు. అనంతర కాలంలో ఎన్ని పదవులు చేపట్టినా ఆయన ధరంకరం రోడ్డులోనే ఉండేవారు. రోశయ్య కుమారులూ ఇక్కడే ఉంటున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు, పలువురు ప్రముఖులు తరచు వస్తుండేవారు. రోశయ్య అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు వినేవారు.

**ఇంటికి పెద్ద కొడుకు రోశయ్య కుటుంబం..**

కొణిజేటి సుబ్బయ్య, ఆదిమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కాగా, వారిలో పెద్ద కుమారుడు రోశయ్య. విద్యాభ్యాసం అనంతరం రైస్‌మిల్లు వ్యాపారంలో కొనసాగుతూ శివలక్ష్మిని వివాహం చేసుకున్నారు. ఆయనకు శివసుబ్బారావు, త్రివిక్రమరావు, శ్రీమన్నారాయణమూర్తి అనే ముగ్గురు కుమారులతో పాటు రమాదేవి అనే కుమార్తె కూడా ఉన్నారు. రెండో కుమారుడు త్రివిక్రమరావును బంధువులకు దత్తత ఇచ్చారు. ప్రస్తుతం కుటుంబం అంతా వివిధ వ్యాపారాల్లో కొనసాగుతోంది.

**అర్థ శతాబ్దం.. అనేక పదవులు..**

1933 జులై 4: గుంటూరు జిల్లా వేమూరులో జననం
1964 మే 31: వేమూరు పంచాయతీ బోర్డు సభ్యుడు
1968-86: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు
1978-79: శాసనమండలిలో ప్రతిపక్ష నేత
1985-89: తెనాలి ఎమ్మెల్యే
1995-97: పీసీసీ అధ్యక్షుడు
1979 నుంచి వరుసగా అంజయ్య, కోట్ల విజయభాస్కరరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దనరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వాల్లో మంత్రి
1998: నరసరావుపేట ఎంపీ
2004: చీరాల ఎమ్మెల్యే
2009 సెప్టెంబరు 9: ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి
2010 నవంబరు 14: ముఖ్యమంత్రి పదవికి రాజీనామా
2011 ఆగస్టు 31: తమిళనాడు గవర్నర్

ఆయన.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఊపందుకుంటున్న దశలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉండటం విశేషం. కొణిజేటి రోశయ్య అనారోగ్యంతో 2021లో డిసెంబరు 4న ఉదయం హైదరాబాదులో కన్నుమూశారు.

కొణిజేటి రోశయ్య మాటల మాంత్రికుడు. ఆయన గొప్ప ఉపన్యాసకుడు కాకపోవచ్చు కానీ అసెంబ్లీలో ప్రత్యర్థులకు ఆయనకు ఇచ్చే పంచ్‌లకు వారి వద్ద ఆన్సర్ ఉండేది కాదు. ఆయనో రాజకీయ శిఖరం... రాజకీయాల్లో ఆయన చూడని ఎత్తులు లేవు పై ఎత్తులు లేవు. రాజకీయాల్లో ఆయనను మించిన వ్యూహ చతురత కలిగిన నాయకుడు మరొకరు లేరు. ఆయన రాజకీయం చేస్తే విపక్షాలు కూడా ఆయనను గట్టిగా విమర్శలు చేయలేవు. ఆయన మాటలు ఓ రకంగా తూటాలు...కానీ అవి ఎవరినీ గాయం చేయవు.

# మాటల మాంత్రికుడు రోశయ్య

## ఆ పంచ్‌లకు ఆన్సర్ ఉండదు!





## రోశయ్య నేపథ్యం..రాజకీయ పదవులు..

రోశయ్య ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, కర్షక నాయకుడు ఎన్.జి.రంగా శిష్యులు. నిడుబ్రోలు లోని రామానీడు రైతాంగ విద్యాలయములో సహచరుడు తిమ్మారెడ్డితో బాటు రాజకీయ పాఠాలు నేర్చారు. 1979లో టంగుటూరి అంజయ్య ప్రభుత్వంలో రవాణ, గృహనిర్మాణం, వాణిజ్య పన్నుల శాఖలు, 1982లో కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రభుత్వంలో హోం శాఖ, 1989లో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, రవాణ, విద్యుత్తు శాఖలు, 1991లో నేదురుమల్లి జనార్ధనరెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలు, 1992లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలకు మంత్రిగా పనిచేసారు. 1995-97 మధ్యకాలంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపిసిసి) అధ్యక్షుడిగా పనిచేశారు. 1998లో నరసరావుపేట నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు.2004, 2009లో వై.యస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వములో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పాటు ఆర్థికమంత్రిగా పనిచేసిన రోశయ్య 2009-10 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇందులో చివరి 7 సార్లు వరుసగా ప్రవేశపెట్టడం విశేషం. బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనాపాటిగా పేరుపొందినారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందడంతో 2009, సెప్టెంబరు 3న రోశయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసారు. పద్నాలుగు నెలలు అధికారంలో కొనసాగిన అనంతరం 2010 నవంబరు 24న తన పదవికి రాజీనామా చేసారు.2011 ఆగస్టు 31న రోశయ్య తమిళనాడు రాష్ట్ర గవర్నరుగా ప్రమాణస్వీకారం చేశారు. 2016 ఆగస్టు 30 వరకూ తమిళనాడు గవర్నరుగా తన సేవలు అందించారు.

**'మహానేత' కొణిజేటి 'రోశయ్య' రాజకీయ ప్రస్థానం ఇదే..**

కొణిజేటి రోశయ్య 1933, జూలై 4న గుంటూరు జిల్లా వేమూరు గ్రామంలో ఆదెమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారు. గుంటూరు హిందూ కళాశాల లో కామర్స్ అభ్యసించారు. విద్యాభ్యాసం అనంతరం ఆయన రాజకీయాల్లోకి ప్రవేశించారు. రోశయ్య ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, కర్షక నాయకుడు ఎన్.జి.రంగా శిష్యులు. నిడుబ్రోలులోని రామానీడు రైతాంగ విద్యాలయములో సహచరుడు తిమ్మారెడ్డితో పాటు రోశయ్య రాజకీయ పాఠాలు నేర్చారు. భారత జాతీయ కాంగ్రెస్ తరఫున 1968, 1974, 1980లలో శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు. తొలిసారిగా మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో రోడ్డు రహదార్ల శాఖ, రవాణా శాఖల మంత్రిగా పనిచేసారు. ఆ తరువాత అనేక ముఖ్యమంత్రుల మంత్రి వర్గాలలో పలు కీలకమైన శాఖలను నిర్వహించారు. 1979లో టంగుటూరి అంజయ్య ప్రభుత్వంలో రవాణా, గృహ నిర్మాణం, వాణిజ్య పన్నుల శాఖలు, 1982లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రభుత్వంలో హోం శాఖ, 1989లో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, రవాణా, విద్యుత్తు శాఖలు, 1991లో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలు, 1992లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక, ఆరోగ్య, విద్య, విద్యుత్తు శాఖలకు మంత్రిగా పనిచేసారు. 2004, 2009లో వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ (ఆర్థిక ప్రణాళిక)ను ఇప్పటికి 15 సార్లు ఉమ్మడి ఏపీ శాసనసభలో ప్రవేశపెట్టారు. 1995-97 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షుడిగా పనిచేశారు. 1998లో నరసరావుపేట నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2004-09 కాలంలో 12వ శాసనసభకు చీరాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికైన రోశయ్య.. 2009 ఎన్నికల ముందు ప్రత్యక్ష ఎన్నికలలో పోటీచేయకుండా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పాటు ఆర్థికమంత్రిగా పనిచేసిన రోశయ్య 2009-10 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇందులో చివరి 7 సార్లు వరుసగా ప్రవేశపెట్టడం విశేషం. బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనాపాటిగా పేరుపొందారు. ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందడంతో 2009, సెప్టెంబర్ 3న రోశయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. 14 నెలలు అధికారంలో కొనసాగిన అనంతరం 2010 నవంబరు 24వ తేదీన తన పదవికి రాజీనామా చేసారు. అనంతరం కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం మేరకు 2011 ఆగస్టు 31న రోశయ్య తమిళనాడు రాష్ట్ర గవర్నరుగా ప్రమాణస్వీకారం చేశారు. 2016 ఆగస్టు 30 వరకూ తమిళనాడు గవర్నర్‌గా తన సేవలు అందించారు.

**అన్ని పార్టీల వారితో గౌరవం..**

కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రులను మార్చే ఆనవాయితీ సర్వసాధారణం. కానీ సీఎంలు మారినప్పటికీ ఆర్థిక మంత్రిగా ఆయనే ప్రతీ కేబినెట్‌లోనూ పనిచేశారు. వివాదరహితుడిగా ముద్రపడ్డ రోశయ్యకు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీల్లోనూ అభిమానులు ఉన్నారు. అన్నీ పార్టీల వారు రోశయ్యను గౌరవించేవారు.

**రోశయ్య రాజకీయ ప్రస్థానం ఇదే..**

1968-85: శాసనమండలి సభ్యుడు.
1978-79: శాసనమండలిలో ప్రతిపక్ష నేత.
1979-83: రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి.
1985-89: తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు.
1989-94: రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి.
2004-09: చీరాల అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు.
2004 : రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి.
2009 : రాష్ట్ర శాసనమండలి సభ్యుడు.
2009 సెప్టెంబరు – 2010 నవంబరు 24: ఉమ్మడి ఏపీ సీఎం.
2011, ఆగస్టు 31: తమిళనాడు గవర్నర్.

**వైఎస్సార్ మరణించాక జరిగిన పరిణామాలపై మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కామెంట్లు**

మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి అకాల మరణం నేపథ్యంలో నాడు రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉన్న కొణిజేటి రోశయ్య అనూహ్య పరిస్థితుల మధ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఆ నాటి పరిస్థితులను ఓ ఛానల్ ముఖాముఖి కార్యక్రమంలో రోశయ్య పంచుకున్నారు. గతంలో జరిగిన ఈ ఇంటర్వ్యూలో రోశయ్య ఏం మాట్లాడారంటే..తనకు రావాల్సిన ముఖ్యమంత్రి పదవిని మీరు తన్నుకుపోయారని జగన్మోహన్ రెడ్డి ఫీలవుతున్నప్పుడు సముదాయించడానికి మీరేమైనా ప్రయత్నించారా? అని హోస్ట్ అడిగిన ప్రశ్నకు నేను మొదట్లో రాజశేఖర్ రెడ్డి అకాల మరణం తర్వాత ఊహించని పరిణామాల మధ్య నాకు ఈ బాధ్యతలు అప్పగించారు. నేను ఢిల్లీలో ఎవరితోనూ టెలిఫోన్‌లో మాట్లాడలేదు. నాతో ఎవరూ మాట్లాడలేదు. నేను పైరవీలు చేయలేదు. ఎవరి ఉహకు అందని పరిస్థితుల్లో అవకాశం వచ్చింది. పరామర్శకు వచ్చినప్పుడు కూడా సోనియా గాంధీ చెప్పలేదు. సాయంత్రం 3 గంటల సమయంలో ఫోన్ చేసి సాయంత్రం 4 గంటలకు ప్రమాణస్వీకారం చేయమని హైకమాండ్ ఆదేశించింది. పృథ్వీరాజ్ చౌహాన్, వీరప్ప మొయిలీ కూడా ఇక్కడికి వచ్చి పిలిచి మాట్లాడారు. 4 గంటల్లోగా



రాజ్‌భవన్‌కు వచ్చేయాలని సూచించారు.ఇది తాత్కాలికమైన ఏర్పాటని ప్రమాణస్వీకారం పూర్తయిన తర్వాత బయటకు వచ్చి చెప్పాను. ఆ తర్వాత విజయమ్మ (రాజశేఖర్ రెడ్డి భార్య) గారిని కలిసి దు:ఖంలో ఆమెను ఓదార్చాను. పోయిన రాజశేఖర్ రెడ్డి గారిని తీసుకురావడం మా ఎవరి వల్ల కాదు. ఈ రాష్ట్రానికి, మాకు దురదృష్టకరం. వారు లేకపోయినా మంచి కానీ, చెడు కానీ మేమందరం ఉన్నాం. మీరెప్పుడు ఏ విషయం ఉన్నా చెప్పొచ్చు అన్నాను. కానీ మౌనమే ఆమె సమాధానం. కళ్ల వెంట నీళ్లు పెట్టుకుంటా ఉంది. ఆవిడ దగ్గర నుంచి సమాధానం కూడా ఆశించలేం.అలాగే జగన్‌మోహన్ రెడ్డిని కూడా కలిసి ప్రత్యక్షంగా మాట్లాడాను. తండ్రిని కోల్పోవడం మీకు పెద్ద వెలితి. మా అందరికి కూడా బాధ అని చెప్పాను. ఓదార్చినప్పుడు జగన్ ఓకే.. అలాగే అన్నారు. చర్చించడానికి అది పెద్ద సమయం కూడా కాదు. అయితే ఆయనకు అనుకూలంగా కొంతమంది సంతకాలు పెట్టారని వినపడింది. సంతకాలు పెట్టిన విషయం గురించి నేను ఎవరినీ అడగలేదు. నాకు కూడా ఎవరూ చెప్పలేదు. చాలా మంది సంతకాలు పెట్టారని తర్వాత తర్వాత తెలిసింది. సీఎల్పీ సమావేశం జరగడానికి కూడా కొంత సమయం ఉంది. అప్పుడు జగన్ మోహన్ రెడ్డి గారే వచ్చి ప్రతిపాదన చేశారు. ఆయన సమీకరణాలు, విశ్లేషణలు వేరు.అందుకే.. సీఎం పదవి తనకు రవాల్సిందని అనుకున్నారు. అందుకే ఆయన కొంచెం దూరం దూరంగా ఉన్నాడు. తర్వాత ఒకసారి వచ్చి మాట్లాడాడు. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులను కొనసాగించడమే నా పని తప్ప. నాకంటే ప్రత్యేకంగా కొత్త పథకాలు అక్కర్లేదు అని చెప్పాను. అయినప్పటికీ జగన్ సంతృప్తి చెందలేదు.

**మాటల మాంత్రికుడు రోశయ్య ..**
**ఆ పంచ్‌లకు ఎవరి దగ్గరా ఆన్సర్ ఉండదు !**

కొణిజేటి రోశయ్య మాటల మాంత్రికుడు. ఆయన గొప్ప ఉపన్యాసకుడు కాకపోవచ్చు కానీ అసెంబ్లీలో ప్రత్యర్థులకు ఆయనకు ఇచ్చే పంచ్‌లకు వారి వద్ద ఆన్సర్ ఉండేది కాదు. ఆయనో రాజకీయ శిఖరం... రాజకీయాల్లో ఆయన చూడని ఎత్తులు లేవు పై ఎత్తులు లేవు. రాజకీయాల్లో ఆయనను మించిన వ్యూహ చతురత కలిగిన నాయకుడు మరొకరు లేరు. ఆయన రాజకీయం చేస్తే కర్రా విరగదు పాము చావదు. ఆయన రాజకీయం చేస్తే విపక్షాలు కూడా ఆయనను గట్టిగా విమర్శలు చేయలేవు. ఆయన మాటలు ఓ రకంగా తూటాలు...కానీ అవి ఎవరినీ గాయం చేయవు.

ఆయన ఒక్క మాట మాట్లాడితే దాని వెనుక ఎంతో పెద్ద అర్థం ఉంటే గాని మాట్లాడరు. అనవసర ప్రసంగాలు ఆయన నుంచి రావు. ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ నుంచి ఎవరు సిఎం అయినా సరే ఆయన కేబినేట్ లో ఉండాల్సిందే. ప్రజల్లో మాస్ ఇమేజ్ లేకపోయినా సరే ఆయనకు ప్రభుత్వంలో మాత్రం సిఎం తర్వాత సిఎం గా ప్రాధాన్యత ఉండేది అందుకే. ప్రత్యర్థులపై చమత్కారాలతో ఇరుకున పెట్టే నైపుణ్యం ఆయన సొంతం. వైఎస్ సీఎంగా ఉండగా ఓ సందర్భంలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు అసెంబ్లీలో రోశయ్యను ఉద్దేసించి మీకు ఈ మధ్య తెలివితేటలు ఎక్కువ అయ్యాయి అని వ్యాఖ్యానించారు. దానికి రోశయ్య ప్రతి స్పందిస్తూ నాకే తెలివితేటలు ఉంటే , చెన్నా రెడ్డిని , నేదురుమల్లి జనార్ధనరెడ్డిని, అంజయ్యను , వీరితో పాటు తనను నమ్మిన వై.ఎస్‌ను ఎప్పుడో ఏ మార్చి సీఎం అయ్యేవాడినంటూ సెటైర్ వేశారు. చంద్రబాబు ఎన్టీఆర్‌ను దింపేసిన వైనాన్ని అలా అసెంబ్లీలోకి పరోక్షంగా తీసుకు వచ్చారన్నమాట. అంత పరుషంగా ఉండదు.. అలా అని ఎదుటివారు తేలిగ్గా తీసుకోలేని విమర్శలు. ఓ సందర్భంలో ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఆయన సమీప బంధువు ఒకరు విశాఖలో ఓ " పాశ్చాత్య " సంప్రదాయ పార్టీలో దొరికిపోయారు. ఆ విషయం ఆయనను ఇరుకున పెట్టడానికి అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు ప్రస్తావించారు. దానికి రోశయ్య ఏ మాత్రం తడుముకోకుండా రిప్లయ్ ఇచ్చారు. అభివృద్ధి పేరుతో అలాంటి జాడ్యాలను తెచ్చి పెట్టింది అంతకు ముందు ప్రభుత్వమేనని సెటైర్ వేశారు. ఓ సారి మంద బలంతో బిల్లులు పాస్ చేసుకుంటున్నారని విపక్షాలు చేసిన విమర్శలకు.. మంద బలం ఉండబట్టే తాము అధికారపక్షం వైపు ఉన్నామని.. ఒక్క మాటతో తేల్చేశారు. ఆయన మాటల చాతుర్యం గురించి చెప్పుకోవాలంటే ప్రతి సందర్భం.. ఓ సాక్ష్యమే అవుతుంది. ఆయన మాస్ లీడర్ కాదు. పరోక్షంగా ఎన్నికయిందే ఎక్కువ. కానీ ఆయన మాటల రాజకీయం.. తెలివైన రాజకీయం కారణంగా ఆయన విజయవంతమైన నేతగా గుర్తింపు పొందారు.













Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com


సౌమ్యశీలి, మృధుస్వభావి, రాజనీతి, ఆర్థిక నిపుణులు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి
తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్‌గా విశేష సేవలందించిన
బహుబాషా కోవిదులు నిజాయితీకి మారుపేరుగా నిలచిన
కీ॥ శే॥ కొణిజేటి రోశయ్య గారి
4 జూలై 1933 - 4 డిసెంబర్ 2021
తృతీయ వర్ధంతి సందర్భంగా
ఆ మహనీయునికి ఘన నివాళులు
వైశ్య వికాస వేదిక & తెలంగాణ రాష్ట్ర వైశ్య సంఘం లక్ష్యాలు:
1. వైశ్య కమిషన్ ను స్థాపించాలి. 2. E.W.S. లో వర్గీకరణ తేవాలి.
3. జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో వాటా కల్పించాలి.
4. విదేశీ విద్యా సహాయ నిధిని ఏర్పాటు చేసి వైశ్య విద్యార్థులకు తోడ్పాటు అందించాలి.
5. సమగ్ర కుటుంబ సర్వే నివేదికలోని అగ్ర వర్ణాల వివరాలు, జన సంఖ్య, గణాంకాలు ప్రకటించాలి. 6. వైశ్య బంధును ప్రారంభించాలి.
7. వైశ్య ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (VICCI) ఏర్పాటుకు ఆర్థిక, చట్టపరమైన వెసులుబాట్లు కల్పించాలి.
8. రాష్ట్ర వ్యాప్తంగా ఇండస్ట్రియల్ కారిడార్లలో వైశ్య పారిశ్రామిక వేత్తలకు 25% కేటాయించాలి. 9. వైశ్య ఉమెన్ ఎంపవర్‌మెంట్ కోసం వైశ్య ఉమెన్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలి.
త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల ఏర్పాటు
కొదుమూరి దయాకర్ రావు
కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి
ట్రస్ట్ మెంబర్ - వైశ్య వికాస వేదిక
కన్వీనర్ - తెలంగాణ రాష్ట్ర వైశ్య సంఘం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
తెలంగాణ రాష్ట్ర వైశ్య సంఘం
సం:- 9949152221